
స్వాగతం... సుస్వాగతం
నాటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి
నీటిని విడుదల చేయకుండా కార్పెట్ పరచి
మార్చి 6వ తేదీ 2024న అట్టహాసంగా వెలిగొండ ప్రాజెక్టును
ప్రారంభించి జాతికి అంకితం చేశారు...
నేటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
వెలిగొండ సొరంగం నుంచి నీటిని విడుదల చేసి
నేడు జాతికి అంకితం చేస్తూ ప్రాజెక్టును
ప్రారంభించేందుకు విచ్చేస్తున్న సందర్భముగా
అపర భగీరథుడు, పేద ప్రజల
ఆశాజ్యోతి, రైతు పక్షపాతి
గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు
శ్రీ నారా
చంద్రబాబునాయుడు గారికి
స్వాగతం
సుస్వాగతం
కందుల నారాయణ రెడ్డి
శాసన సభ్యులు, మార్కాపురం



స్వాగతం... సుస్వాగతం
మూడు జిల్లాలకు సాగు నీరు, త్రాగు నీరు
అందించే శ్రీ పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టును
శరవేగంగా పూర్తిచేసి
కృష్ణా జిల్లాలను నల్లమల సాగర్‌కు విడుదలచేసి జాతికి
అంకితం చేసేందుకు నేడు మార్కాపురం జిల్లాకు విచ్చేయుచున్న
జలదాత, అపర భగీరథుడు, పేద ప్రజల
ఆశాజ్యోతి, మార్కాపురం జిల్లా ప్రదాత,
స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాత
గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు
శ్రీ నారా చంద్రబాబునాయుడు గారికి
స్వాగతం... సుస్వాగతం
కందుల నారాయణ రెడ్డి
శాసన సభ్యులు, మార్కాపురం
ముక్కు ఉగ్రనరసింహారెడ్డి
ఒంగోలు పార్లమెంట్ తెదేపా జిల్లా అధ్యక్షులు, శాసనసభ్యులు, కనిగిరి
ముత్తుముల అశోక్‌రెడ్డి
శాసన సభ్యులు, గిద్దలూరు
గూడూరి ఎరిక్షన్ బాబు
యర్రగొండపాలెం టిడిపి ఇన్‌చార్జ్

NE click
ePaper
www.shanmukhavelugu.com

RNI : APTEL / 2023 / 89152

షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
PL.NO.IR/RNP/SV/26/2026

సంపుటి : 03 సంచిక : 229
సోమవారం 31 ఆగస్టు 2026 పేజీలు 8 వెల : రూ.3

Printed by Ongole. Published From Ongle, Nellore, Guntur, Markapur, Bapatla.

## కంటెంట్ క్రియేటర్లు.. యూట్యూబర్లకు మోదీ సూచన..



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, ఆగస్టు 30)

క్షణికమైన ఆనందాన్నిచ్చే మత్తు పదార్థాలు ఉజ్వల భవితను దెబ్బతీసి వ్యక్తిగత జీవితాన్ని అంధకారంలోకి నెట్టేస్తాయని ప్రధాని నరేంద్ర మోదీ హెచ్చరించారు. మాదకద్రవ్య రహిత సమాజం కోసం ప్రతినబూనాలని యువతకు పిలుపునిచ్చారు. ఎటువంటి మత్తు పదార్థాలకైనా బానిసలు కాకుండా దూరంగా ఉండేలా మానసిక, శారీరక దృఢత్వాన్ని కలిగి ఉండాలన్నారు. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా సోషల్ మీడియాలో అవగాహన కల్పించాలని కంటెంట్ క్రియేటర్లు, యూట్యూబర్‌లకు సూచించారు. ఆదివారం మన్‌కీ బాత్ 137వ కార్యక్రమంలో మాట్లాడుతూ..ఈ మేరకు యువతకు దిశానిర్దేశం చేశారు. 'మాదక ద్రవ్య రహిత భారత్' లక్ష్యాన్ని సాధించేందుకు ప్రతి వ్యక్తీ, కుటుంబం, సమాజం, దేశం యావత్తూ కలిసి రావాలని మోదీ ప్రజలకు పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల వ్యసనం నుంచి విముక్తులైన వారిని సమాజం అక్కున చేర్చుకుని గౌరవించాలన్నారు. సమాజమద్దతు, యోగ, ధ్యానం, దృఢచిత్తం, ఆత్మవిశ్వాసం ద్వారా మత్తుపదార్థాలకు దూరం కావొచ్చన్నారు. 'నషా ముక్త్ యువ ఫర్ వికసిత భారత్ సంకల్ప్ అభియాన్' కార్యక్రమాంలో యువత పెద్ద మొత్తంలో హాజరవుతున్నారని పేర్కొన్నారు.

**పీఎం స్వనిధి యోజన..**

వీధి వ్యాపారుల కోసం తీసుకువచ్చిన 'పీఎం స్వనిధి యోజన' లక్షలాది మంది మహిళలకు ఉపయోగపడుతోందని మోదీ పేథ?క్నారు. దీనిద్వారా దాదాపు 46శాతం మంది మహిళలు తమ వ్యాపారాలను విస్తరించుకుంటూ.. ఆదాయాన్ని పెంచుకుంటున్న అంశాన్ని గుర్తుచేశారు. ▶5లో

# మూడు దశాబ్దాల నిరీక్షణకు తెర..

## నేడు వెలిగొండ పండుగ వద్ద కలుసుకుందాం

- మార్కాపురంలో కొత్త చరిత్ర ఆవిష్కృతం కాబోతోందన్న సీఎం చంద్రబాబు
- 30 ఏళ్ల వెలిగొండ కలను నిజం చేస్తున్నామన్న ముఖ్యమంత్రి
- నల్లమల కొండల గుండా నల్లమల సాగర్‌లోకి కృష్ణా జలాలు
- తొలి దశలో లక్షలాది మందికి సాగు, తాగునీటి ప్రయోజనం
- నేడు వెలిగొండ పండుగ వద్ద కలుద్దామంటూ ప్రజలకు పిలుపు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 30)

మార్కాపురం జిల్లా గడ్డపై సరికొత్త చరిత్రకు శ్రీకారం చుట్టబోతున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. మూడు జిల్లాల్లోని లక్షలాది మంది ప్రజల భవిష్యత్తుకు తొలి అడుగు పడనుందని, రేపు కొత్త చరిత్ర ఆవిష్కృతం కాబోతోందని ఆయన తన ఎక్స్ ఖాతా ద్వారా వెల్లడించారు. కరవు పీడిత ప్రాంత ప్రజలు మూడు దశాబ్దాలుగా కంటున్న వెలిగొండ కల, కృష్ణమ్మ జలాలతో కళ్లముందు నిజం కాబోతోందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు.పశ్చిమ ప్రకాశం ప్రజల కష్టాలు తీర్చాలన్న సంకల్పంతో 1996లో ప్రారంభమైన ఈ ప్రాజెక్టు మొదటి దశను పూర్తి చేసి, ప్రారంభించే అవకాశం రావడం తనను భావోద్వేగానికి గురిచేస్తోందని, మనసుకు ఎంతో సంతోషాన్ని ఇస్తోందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. వెలిగొండ కేవలం ఒక ప్రాజెక్టు కాదని, కరవుతో పోరాడిన రైతుకు భరోసా అని, ఫ్లోరైడ్ బాధిత కుటుంబాలకు ఆరోగ్య భద్రత అని, వలస వెళ్లిన యువతకు సొంతగడ్డపై భవిష్యత్తును ఇచ్చే ప్రగతి మార్గమని ఆయన అభివర్ణించారు. ఈ ప్రాజెక్టు మొదటి దశ ద్వారా 1.19 లక్షల ఎకరాలకు సాగునీరు, 4 లక్షల మందికి 5

## విశాఖలో అంతర్జాతీయ స్థాయి ఆసుపత్రి..

నేడు ఏఐజీకి శంకుస్థాపన చేయనున్న లోకేశ్
విశాఖలో కొలువుదీరనున్న ఏఐజీ ఆసుపత్రి
సోమవారం శంకుస్థాపన చేయనున్న మంత్రి నారా లోకేశ్
రూ.2,000 కోట్ల భారీ పెట్టుబడితో ఏర్పాటు
ప్రత్యక్షంగా, పరోక్షంగా 9,000 మందికి ఉపాధి
వెయ్యి పడకలతో ప్రపంచ స్థాయి వైద్య సేవలు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 30)

ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య రంగం మరో కీలక మైలురాయిని అందుకోబోతోంది. ఆసియాలోనే ప్రసిద్ధి చెందిన ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రోఎంటరాలజీ ఆసుపత్రి ఇప్పుడు విశాఖపట్నంలో తన శాఖను ఏర్పాటు చేయనుంది. ప్రజాప్రభుత్వ పాలనలో అంతర్జాతీయ నగరంగా ▶5లో

## ప్రధాని మోదీకి అత్యున్నత పౌర పురస్కారం ప్రదానం చేసిన ఉజ్బెకిస్థాన్

'ఓలియ్ దరాజలీ దోస్తిలిక్' అవార్డును ప్రదానం చేసిన అధ్యక్షుడు మిర్జియోయెవ్



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, ఆగస్టు 30)

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన ఖాతాలో మరో అరుదైన అంతర్జాతీయ గౌరవాన్ని చేర్చుకున్నారు. మధ్య ఆసియా దేశమైన ఉజ్బెకిస్థాన్ తమ దేశ అత్యున్నత పురస్కారమైన 'ఓలియ్ దరాజలీ దోస్తిలిక్' ఆర్డర్‌తో ఆయన్ను సత్కరించింది. ఆదివారం తాష్కెంట్‌లో జరిగిన కార్యక్రమంలో ఉజ్బెకిస్థాన్ అధ్యక్షుడు షావ్కత్ మిర్జియోయెవ్ ఈ పురస్కారాన్ని మోదీకి ప్రదానం చేశారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంలో మోదీ చేసిన విశేష కృషికి గుర్తింపుగా ▶5లో

## గత ప్రభుత్వంలో నరకడమే.. నాటడం లేదు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 30)



గత ప్రభుత్వంలో పాలకులకు చెట్లను నరకడమే తప్ప, మొక్కలు నాటాలనే ఆలోచనే రాలేదు.. ఏ కార్యక్రమం చేసినా అడ్డొచ్చిన చెట్లను నరుక్కుంటూ పోయారని ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్ కొణిదెల నాగబాబు విమర్శించారు. పర్యావరణ పరిరక్షణలో మనం ప్రపంచానికే ఆదర్శంగా నిలవాల్సి ఉందన్నారు. శనివారం ఆయన సతీసమేతంగా మంగళగిరి లోని అరణ్యారామం నందనవనానికి వచ్చి రావి-వేప మొక్కలు నాటారు. ▶5లో

## తెలుగు పరిరక్షకులకు సముచిత గుర్తింపు



నంది నాటకోత్సవాలపై వారంలో కీలక ప్రకటన
గిడుగు జయంతి వేడుకల్లో మంత్రి కందుల దుర్గేష్
తెలుగు భాషా పురస్కారాల ప్రదానం
తెలుగు భాషా పురస్కార గ్రహీతలతో మంత్రి కందుల దుర్గేష్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 30)

తెలుగు భాష పరిరక్షణకు కృషి చేస్తున్న వారిని గుర్తించి, ఘనంగా సత్కరిస్తామని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. ఏటా భాషా, ఉగాది పురస్కారాలను క్రమం తప్పకుండా అందజేస్తామని వెల్లడించారు. నంది నాటకోత్సవాలను ఏడాదిలోపే ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని, దీనిపై మరో వారంలో కీలక ప్రకటన చేస్తామని తెలిపారు. ఏపీ భాషా సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో గిడుగు వేంకట రామమూర్తి పంతులు జయంతి వేడుకలు విజయవాడలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కళావేదికలో శనివారం నిర్వహించారు.మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ.. గ్రాంథిక భాషగా ఉన్న తెలుగును ప్రజల వాడుకలోకి తీసుకొచ్చిన మహనీయుడు గిడుగు అని కొనియాడారు. కందుకూరి వీరేశలింగం, గురజాడ అప్పారావు, గిడుగు రామమూర్తి పంతులు కృషితోనే వ్యవహారిక భాషా ఉద్యమం బలపడిందన్నారు. తెలుగు భాషా పురస్కారాల ▶5లో

## ఆటలతో చదువులను అనుసంధానించాలి

వాలీబాల్ క్రీడాకారులకు రైల్వే ఉద్యోగాలిచ్చేలా అసెంబ్లీలో తీర్మానం చేద్దాం

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 30)

నేటి యువత సెల్‌ఫోన్లకు బానిసలై అర్ధరాత్రి వరకు మేల్కొంటూ నిద్రను కోల్పోతున్నారని, తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండి వారిని క్రీడలవైపు ప్రోత్సహించాలని శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పిలుపునిచ్చారు. క్రీడలతో చదువును అనుసంధానం చేసినప్పుడే యువతకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఆయన ఉద్ఘాటించారు. శనివారం తిరుపతిలోని ఎస్వీయూ ఆడిటోరియంలో 'అమరావతి ఛాంపియన్ షిప్-2026' ముగింపు వేడుకలు, జాతీయ క్రీడా దినోత్సవాలు ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా హాజరైన అయ్యన్నపాత్రుడు ప్రసంగిస్తూ "నేను ఒకప్పుడు వాలీబాల్ క్రీడాకారుడిని. రాష్ట్రస్థాయికి ఎంపికయ్యా. అప్పటి సీఎం ఎన్టీఆర్ ఎమ్మెల్యే టికెట్ ఇవ్వడంతో తర్వాత



ఆటలు మర్చిపోయా. నకిలీ సర్టిఫికెట్లు తెచ్చినవారికి కాకుండా నిజమైన క్రీడాకారులకే ఉద్యోగాలు దక్కేలా చూడాలి. వాలీబాల్‌లో బంగారు పతకం సాధించిన వారికి గతంలో రైల్వేశాఖలో ఉద్యోగాలు ఇచ్చేవారు. ఇప్పుడు ఆ విధానం లేదు. దానిని తిరిగి అమలు చేసేలా అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలి. బడ్జెట్‌లో క్రీడలు, విద్య, వైద్యంపై ▶5లో

## స్వర్ణాంధ్ర-2047 లక్ష్య సాధనలో ప్రవాసాంధ్రులు భాగస్వాములు కావాలి

మలేసియా టామ్ వేడుకల్లో మంత్రి కొండపల్లి శ్రీనివాస్



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 30)

స్వర్ణాంధ్ర-2047 లక్ష్య సాధనలో ప్రవాసాంధ్రులు భాగస్వాములు కావాలని రాష్ట్ర ప్రవాసాంధ్రుల సాధికారత వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. మలేసియాలోని టామ్ (తెలుగుదనం, అంకితభావం, మంచితనం) 70వ ప్లాటినం జూబ్లి వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వం తరపున ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అక్కడి తెలుగువారిని ఉద్దేశించి మాట్లాడుతూ '1955లో ▶5లో

## సీమ వారసత్వాన్ని ఆర్థికాభివృద్ధికి అనుసంధానించాలి

భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 30)



'మన దేశ సంస్కృతి, వారసత్వం, చారిత్రక ప్రాంతాలను ఆసరాగా చేసుకుని ఇప్పుడు అభివృద్ధి జరుగుతోంది. ఉదాహరణకు మధ్యప్రదేశ్‌లో ఉజ్జయిని కారిడార్ ద్వారా అక్కడి స్థానికుల ఆదాయం 589 శాతం పెరిగింది. రాష్ట్రంలోనూ ఆధ్యా త్మిక ప్రాంతాల అభివృద్ధికి అడుగులు పడుతున్నాయి. అందుకు అనుగుణంగా సీమ సాంస్కృతిక వారసత్వాన్ని ఆర్థికాభివృద్ధికి అనుసంధానించాలి' అని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అభిప్రాయపడ్డారు. తిరుపతిలోని ఎస్వీ వేద విశ్వవిద్యాలయంలో శనివారం సమర్థ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 'రైజింగ్ రాయలసీమ-కల్చరల్ ఎకానమీ' సింపోజియం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాధవ్ మాట్లాడుతూ.. ప్రపంచంలోని ఏడు వింతల గురించి అందరూ గొప్పగా చెబుతుంటారని, అంతకుమించిన అద్భుతాలు ఏపీలో.. ప్రధానంగా రాయలసీమలో ఉన్నాయని అన్నారు. వీటిని మనం సద్వినియోగం చేసుకుని పెద్దఎత్తున యాత్రికులు, పర్యాటకులను రప్పించేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు. రాయలసీమలో ఆధ్యాత్మిక, పర్యాటక ప్రదేశాల ద్వారా కేవలం 1.80 శాతమే ఆదాయం వస్తోందని, అది పొరుగు రాష్ట్రాల్లో 10 శాతంగా ▶5లో


ప్రకాశం

మార్కాపురం

బాపట్ల

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
31.08.26 సోమవారం


## కరువు నేలకు కృష్ణమ్మ రావాలన్న మా నాన్న కల సాకారం

### వెలిగొండ ప్రాజెక్టుతో పూల సుబ్బయ్య ఆశయం నెరవేరుతోంది

### పూల సునందిని, పూల విలాసిని, పూల సుభాషిణి



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఆగస్టు 30)

పశ్చిమ ప్రకాశం ప్రజలకు సాగు, తాగునీరు అందించాలన్న తమ తండ్రి పూల సుబ్బయ్య కల నేడు సాకారం అవుతోందని ఆయన కుమార్తెలు పూల సునందిని, పూల విలాసిని, పూల సుభాషిణి తెలిపారు. "కరువు నేలకు కృష్ణమ్మ రావాలి" అనే ఆశయంతో పూల సుబ్బయ్య ప్రజలతో కలిసి ఎన్నో ఏళ్ల పాటు పోరాటం చేశారని, చట్టసభల్లోనూ ఈ ప్రాంత నీటి సమస్యలను బలంగా వినిపించారని వారు గుర్తుచేశారు. ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో కరువు, సాగునీరు, తాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా కృషి చేశారన్నారు. 1929 జూన్ 29న కంభంలో జన్మించిన పూల సుబ్బయ్య విద్యాభ్యాసం అనంతరం ఉపాధ్యాయుడిగా, న్యాయవాదిగా పనిచేస్తూనే ప్రజా సమస్యలపై పోరాడారని తెలిపారు. 1962, 1967లో ఎర్రగొండపాలెం నుంచి, 1978లో మార్కాపురం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికై ప్రజల తరపున గళం వినిపించారన్నారు. పశ్చిమ ప్రకాశానికి శాశ్వతంగా నీరు రావాలంటే కృష్ణా జలాలను తీసుకురావాలన్నదే ఆయన లక్ష్యమని, ఆయన జీవించి ఉన్న సమయంలో కల నెరవేరకపోయినా ఇప్పుడు వెలిగొండ ప్రాజెక్టు ద్వారా సాకారం కావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. వెలిగొండ ప్రాజెక్టుకు లి"పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు"లిగా ▶6లో

# వెలిగొండ ప్రాజెక్ట్ పై ట్రైల్ రన్ సక్సెస్

- కొల్లంవాగు దగ్గరనుండి 18.5 కిలోమీటర్లు దూరం ప్రయాణించి టన్నెల్స్ సమీపంలో ఉన్న ఫీడర్ కెనాల్ క్రాస్ వద్ద రెగులేటర్ గేట్లవద్దకు చేరుకున్న నీరు
- శ్రీశైలం నుండి నల్లమల కొండలను చీల్చుకుంటూ టన్నెల్స్ స్వరంగంలో బిర బిరా కృష్ణమ్మ పరవల్లు తొక్కుతూ జల సవ్వడితో మారుమోగుతూ పీడర్ కేనాల్ గేట్లవద్ద దర్శనమిచ్చన కృష్ణా జలాలు
- జలాలను చూసి పరవసించి పోయిన మంత్రులు, స్థానికులు ఉద్వేగానికి లోనైన మంత్రి నిమ్మల రామనాయుడు
- కృష్ణా జలాలను చూసి సెల్ఫీలు దిగి సంతోషం వ్యక్తం చేసిన మంత్రులు, స్థానికులు
- కృష్ణమ్మ జలాల రాకతో హారతి ఇచ్చి స్వాగతించిన పూజారులు



6

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఆగస్టు 30)

పూల సుబ్బయ్య పోరాటాలు, ఎన్టీఆర్ ప్రాజెక్టుకు బీజాలు, చంద్రబాబు శంకుస్థాపనతో తొలి అడుగులు, వైఎస్సార్ పనులు ప్రారంభం ఇలా 6 ప్రభుత్వాల కృషితో 30సంవత్సరాల





## శాంతి, ప్రేమ, ఆనందం సమాజానికి పంచడమే మానవతే సేవా సంస్థ లక్ష్యం

### సంస్థ వ్యవస్థాపకులు ఎన్ రామచంద్రారెడ్డి

### అట్టహాసంగా ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షుడిగా ముప్వల పార్థసారథి ప్రమాణస్వీకారం

### భారీ బైక్ ర్యాలీ




(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 30)

శాంతి, ప్రేమ, ఆనందం సమాజానికి పంచాలని ఉద్దేశంతో మానవతా సేవా సంస్థ ముందుకెళ్తుందని సేవా సంస్థ వ్యవస్థాపకులు ఎన్ రామచంద్రారెడ్డి అన్నారు. ఆదివారం పొదిలి మానవతా సేవా సంస్థ కార్యాలయంలో జరిగిన ఉమ్మడి ప్రకాశం జిల్లా నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కుల మతాలకు అతీతంగా, పార్టీలకు అతీతంగా సమాజానికి సేవ చేయాలనేదే సంస్థ లక్ష్యమని చెప్పారు. అందుకోసం ఎంతోమంది మానవతావాదులు, దాతలు ముందుకొచ్చి సంస్థలో సభ్యులుగా చేరి సంస్థ ద్వారా సమాజానికి అవసరమైన సేవలు అందిస్తున్నారన్నారు. పొదిలి మానవతాశాఖ చేస్తున్న సేవా కార్యక్రమాలు రాష్ట్రానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని కొనియాడారు. పొదిలి శాఖ లో సేవా కార్యక్రమాలకు తమవంతుగా సహకారమందిస్తున్న ఏపీఆర్ గ్రూప్ అధినేత ఆవుల కృష్ణారెడ్డి, భవాని శ్రీనివాసులు మరికొందరి దాతల సేవలు అభినందనీయమన్నారు. అనంతరం మానవతా సేవా సంస్థ ▶6లో



## ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా కాన్వాయ్

### ట్రైల్ రన్ నిర్వహించిన మార్కాపురం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు

### పటిష్ట బందోబస్తు నిర్వహణ పై పోలీస్ అధికారులకు దిశానిర్దేశం చేసిన ఎస్పీ

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఆగస్టు 30)

ఈ నెల 31వ తేదీ సోమవారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దోర్నాల మండలం గంటావానిపాలెం వద్ద వెలిగొండ ప్రాజెక్ట్ నుంచి నీటిని విడుదల చేయనున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు బందోబస్తు విధుల్లో పాల్గొనబోయే పోలీస్ అధికారులకు, సిబ్బందికి బ్రీఫింగ్ నిర్వహించి బందోబస్తు విధుల పై దిశా



నిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి కార్యక్రమం ప్రారంభం నుండి ముగిసేంత వరకు సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలన్నారు. నియోజకవర్గాల నుంచి వచ్చే వాహనాలకు ప్రత్యేక నంబర్లు, ప్రత్యేక స్టిక్కర్లు, ప్రత్యేక బ్యానర్లు ఏర్పాటు చేసినట్లు, వాటి ఆధారంగా వాహనాలను కేటాయించిన ప్రదేశాల్లోనే పార్కింగ్ చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వాహనాలు వచ్చే మార్గాల్లో, తిరిగి వెళ్లే మార్గాల్లో ఎలాంటి ట్రాఫిక్ జామ్ ఏర్పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వీఐపీ, వీవీఐపీలకు సంబంధించిన వాహనాలను కేటాయించిన పార్కింగ్ ప్రదేశాల్లోనే నిలిపేలా చూడాలని సూచించారు. సిబ్బందికి కేటాయించిన ప్రదేశాల్లో నిర్దేశించిన సమయానికి విధులకు హాజరై అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. అదేవిధంగా, డ్రోన్ కెమెరాలు, సీసీ కెమెరాల ద్వారా నిరంతర నిఘా కొనసాగించేలా కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విధులు నిర్వహించే సిబ్బంది సమయస్ఫూర్తితో వ్యవహరించాలని, బయట నుండి వచ్చే వాహనాలు కేటాయించిన స్థలాలలోనే పార్కింగ్ చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు జిల్లా ఎస్పీ ఆదేశించారు. అనంతరం దోర్నాల మండలం గంటవానిపల్లి వద్ద ముఖ్యమంత్రి హెలికాప్టర్ దిగే హెలిప్యాడ్ ప్రాంతం నుండి జల హారతి జరిగే ప్రదేశం, పైలాన్, గేట్లు, బహిరంగ సభా స్థలం వరకు కాన్వాయ్ ట్రయల్ రన్ ను ప్రత్యేకంగా పరిశీలించారు. ముఖ్యమంత్రి కాన్వాయ్ వచ్చేటప్పుడు బందోబస్త్ సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉండాలని, కాన్వాయ్ వెళ్లే మార్గంలో ▶6లో

## వెలిగొండ జలాలతో బద్వేలు నియుజకవర్గ భూములకు కొత్త సిరులు

### డీసీసీబీ చైర్మన్ మంచూరి సూర్యనారాయణరెడ్డి

### కృష్ణమ్మ రాకతో కరువు నేలకు మహర్దశ

(షణ్ముఖ వెలుగు, పోరుమామిళ్ళ, ఆగస్టు 30)

వెలిగొండ ప్రాజెక్టు ద్వారా బద్వేలు నియోజకవర్గంలోని పోరుమామిళ్ల, కలసపాడు, కాశినాయన మండలాల రైతులకు సాగునీరు అందుబాటులోకి రానుండడంతో ఈ ప్రాంత వ్యవసాయానికి మహర్దశ పట్టనుందని డీసీసీబీ చైర్మన్, బద్వేలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి మంచూరి సూర్యనారాయణరెడ్డి అన్నారు. ఆగస్టు 31న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశను ప్రారంభించే.. చారిత్రాత్మక ఘట్టాన్ని పురస్కరించుకుని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం పోరుమామిళ్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన డ్రోన్ ఎల్ఈడీ ప్రదర్శన కన్నులపండువగా సాగింది. ▶6లో



## మొదటిపేజీ తరువాయి

# మూడు దశాబ్దాల నిరీక్షణకు తెర..

సురక్షిత తాగునీరు అందుబాటులోకి వస్తుందని చంద్రబాబు వివరించారు. ఈ మహాయజ్ఞం కోసం తమ భూములను, ఇళ్లను, పుట్టి పెరిగిన ఊళ్లను త్యాగం చేసిన 11 గ్రామాల నిర్వాసితులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నట్లు తెలిపారు.నల్లమల కొండలను చీల్చుకుంటూ నల్లమల సాగర్‌లోకి కృష్ణమ్మ జలాలు దూసుకువస్తాయని, ఆ ప్రాంత ప్రజల దశాబ్దాల నీటి కష్టాలను సమూలంగా కడిగేస్తాయని ముఖ్యమంత్రి ధీమా వ్యక్తం చేశారు. రేపటి నుంచి మొదలయ్యే వెలిగొండ జలసిరులు ఆ ప్రాంత అభివృద్ధికి కొత్త రెక్కలు తొడుగుతాయని అన్నారు. ఈ చారిత్రక ఘట్టాన్ని పురస్కరించుకుని 'వెలిగొండ పండుగ' వద్ద కలుద్దామంటూ ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు.

# కంటెంట్ క్రియేటర్లు.. యూట్యూబర్లకు మోదీ సూచన..

### మోదీకి ఉజ్బెకిస్థాన్ అత్యున్నత పురస్కారం

ప్రధాని మోదీకి మరో అరుదైన గౌరవ పురస్కారం లభించింది. ఉజ్బెకిస్థాన్ అత్యున్నత 'ఒలియ్ దరాజాలి దస్లిక్' పురస్కారాన్ని అందుకున్నారు. ఆ దేశ అధ్యక్షుడు షవ్కత్ మిర్జియోయెవ్ ఆయనకు అవార్డు అందజేశారు. ఇది మోదీకి లభించిన 36వ అంతర్జాతీయ పురస్కారం. ఈ అవార్డు అందుకోవడం గర్వంగా ఉందని..దీనిని ఇరుదేశాల మధ్య ఉన్న శాశ్వత బంధానికి అంకితం చేస్తున్నారని ప్రధాని పేర్కొన్నారు. యురేనియం సరఫరా కోసం భారత్-ఉజ్బెకిస్థాన్ దీర్ఘకాలిక ఒప్పందాన్ని చేసుకోనున్నట్లు ప్రకటించారు. మరిన్ని ఒప్పందాలపైనా చర్చలు జరుపుతున్నామన్నారు.

# ప్రధాని మోదీకి అత్యున్నత పౌర పురస్కారం ప్రదానం చేసిన ఉజ్బెకిస్థాన్

ఈ గౌరవం దక్కింది.ఈ పురస్కారంతో, ప్రధాని మోదీ ప్రపంచవ్యాప్తంగా అత్యధిక అంతర్జాతీయ పురస్కారాలు అందుకున్న భారత నేతగా తన రికార్డును మరింత పదిలం చేసుకున్నారు. ఇప్పటివరకు ఆయన 30కి పైగా ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ పురస్కారాలు, గౌరవ డాక్టరేట్లు అందుకున్నారు. గత జులైలోనే ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో ఆ దేశ అత్యున్నత పురస్కారం 'బింటాంగ్ ఆదిపుర్న'ను మోదీకి బహూకరించిన విషయం తెలిసిందే.రెండు రోజుల పర్యటన నిమిత్తం ఉజ్బెకిస్థాన్ వెళ్లిన ప్రధాని మోదీకి తాష్కెంట్‌లో ఘన స్వాగతం లభించింది. అధ్యక్షుడు మిర్జియోయెవ్ స్వయంగా మోదీకి స్వాగతం పలికారు. అనంతరం ఇరు నేతల మధ్య ప్రతినిధుల స్థాయి చర్చలు జరిగాయి. ఈ సమావేశంలో విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

తన పర్యటనలో భాగంగా, ప్రధాని మోదీ ఓ ప్రత్యేక యోగా సెషన్‌ను వీక్షించారు. ఉజ్బెకిస్థాన్‌కు చెందిన 52 మంది యోగా అభ్యాసకులు ఇందులో పాల్గొన్నారు. వారి ప్రదర్శనను ప్రశంసించిన మోదీ, ఉజ్బెకిస్థాన్‌ను యోగాతో అనుసంధానిస్తున్నందుకు అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలిపారు. 'ఉజ్బెకిస్థాన్ యోగాను ప్రేమిస్తోంది!' అంటూ ఈ వీడియోను తన ఎక్స్ ఖాతాలో పంచుకున్నారు. ఈ ఏడాది జూన్‌లో అహ్మదాబాద్‌లో జరిగిన ప్రపంచ యోగాసన ఛాంపియన్‌షిప్‌లో పాల్గొన్న ఆరుగురు క్రీడాకారులు కూడా ఈ ప్రదర్శనలో ఉండటం విశేషం.

# సీమ వారసత్వాన్ని ఆర్థికాభివృద్ధికి అనుసంధానించాలి

ఉందని తెలిపారు. మాజీ సీఎస్, తితిదే పూర్వ ఈవో ఎల్వీ సుబ్రహ్మణ్యం, విశ్రాంత ఐఏఎస్ ముక్తేశ్వరరావు, కేంద్ర పురావస్తుశాఖ శాసనాల అధ్యయనం డైరెక్టర్ మునిరత్నంరెడ్డి, ఎస్వీయూ వీసీ నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వంలో నరకడమే.. నాటడం లేదు

నాగబాబు మాట్లాడుతూ 'అడవులు నరకడం, విచక్షణరహితంగా మైనింగ్‌తో ప్రకృతిని మనమే కలుషితం చేస్తున్నాం. దాన్ని కాపాడటం మన కర్తవ్యం. ప్రకృతిని ప్రేమించడంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, నాకు ఒకే రకమైన ఆలోచనలు ఉన్నాయి. ఇటీవల సీఎంను కలిసినప్పుడు పర్యావరణంపై ఆయనకున్న నిబద్ధత స్పష్టంగా తెలిసింది' అని చెప్పారు. రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖల పరిశోధన, శిక్షణ కార్యక్రమాల పర్యవేక్షణకు రూ.24 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 'అరణ్యారామం' భవన డిజైన్లను నాగబాబు పరిశీలించారు. భవన నిర్మాణాన్ని పది నెలల్లో పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేశామని పీసీసీఎఫ్ పి.వి.చలపతిరావు వివరించారు. ఇందుకోసం తొలగించాల్సి వచ్చిన 73 చెట్లను వేరేచోట విజయవంతంగా పునఃప్రతిష్ఠించామని తెలిపారు. నాగబాబు వాటిని పరిశీలించారు.

# తెలుగు పరిరక్షకులకు సముచిత గుర్తింపు

ఎంపికకు సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వును తెలుగులోనే జారీ చేయడం కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. ప్రతి జిల్లాలో వ్యవహారిక భాషా సంఘాల ఏర్పాటుకు సాంస్కృతిక శాఖ తరఫున పూర్తి సహకారం అందిస్తామని వెల్లడించారు.పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ రావత్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, ఏపీ రాష్ట్ర సృజనాత్మకత, సంస్కృతి సమితి ఛైర్‌పర్సన్ తేజస్వి పొడపాటి మాట్లాడుతూ.. తెలుగు భాష పరిరక్షణకు కృషి చేసిన మహనీయుల చరిత్రను భావితరాలకు అందించాల్సిన బాధ్యత నేటితరంపై ఉందన్నారు. నాటక అకాడమీ ఛైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, మండలి వెంకటకృష్ణారావు అధికార భాషా సంఘం ఛైర్మన్ పూల త్రివిక్రమరావు తదితరులు పాల్గొన్నారు. గిడుగు రామమూర్తి పంతులు మునిమనవడు నాగేశ్వరరావు రచించిన 'కావ్య మల్లికలు' పుస్తకాన్ని మంత్రి దుర్గేష్ ఆవిష్కరించారు.

### 19 మందికి పురస్కారాలు

తెలుగు భాషా పురస్కారాల(2026)ను 19 మంది సాహితీ ప్రముఖులకు మంత్రి అందజేశారు. ఒక్కొక్కరికి రూ.25 వేల నగదు, జ్ఞాపిక, ప్రశంసాపత్రం బహూకరించారు. జంధ్యాల కనకదుర్గ, చందలూరి నారాయణరావు, యు.భూదేవి, కె.పుష్ప, ముత్తేవి రవీంద్రనాథ్, బి.వెంకటరమణ, అబ్దుల్ హకీమ్ జాని, ఎస్వీ రాఘవేంద్రరావు, పి.విజయ్‌కుమార్, బి.మాల్యాద్రి, చిలుకూరి శ్రీనివాసరావు, నాగసూరి వేణుగోపాలరావు, జంధ్యాల శరత్‌బాబు, కోయి కోటేశ్వరరావు, కేవీఎల్ఎన్ శర్మ, ఎం.రామకృష్ణ, వేమూరి శ్రీనివాస్, కొల్లి రమావతిలతో పాటు వీవీఐటీయూ పుస్తక ప్రచురణ సంస్థకు ఈ పురస్కారాలు అందజేశారు.

# స్వర్ణాంధ్ర-2047 లక్ష్య సాధనలో ప్రవాసాంధ్రులు భాగస్వాములు కావాలి

మలేసియా తెలుగు సంఘం చిన్న విత్తనంలా ప్రారంభమై.. ప్రస్తుతం 5 లక్షల మంది తెలుగు ప్రజలకు అండగా నిలిచేలా ఒక మహా వృక్షంలా ఎదిగింది. ఇక్కడి తెలుగు వారు మలేసియా అభివృద్ధిలో భాగస్వాములవుతూనే తెలుగు గుర్తింపును విశ్వవ్యాప్తం చేస్తున్నారు. మనం ఉండే గడ్డ ఏదైనా మన రక్తం తెలుగు. మన మూలాలు ఆంధ్రప్రదేశ్. మలేసియాలో ప్రవాసాంధ్రులు సాధించిన వ్యాపార నైపుణ్యాలు, అనుభవాన్ని ఆంధ్రప్రదేశ్‌కు తీసుకొచ్చి పెట్టుబడులు పెట్టాలి. కూటమి ప్రభుత్వం మీకు అన్ని విధాలుగా అండగా ఉంటుంది. మీ హక్కుల రక్షణ, మీ సంక్షేమానికి ఎల్లప్పుడూ ముందుంటుంది. ప్రవాసాంధ్రుల కోసమే ప్రభుత్వం ప్రత్యేకంగా ఏపీఎన్ఆర్‌టీఎస్‌శాఖను తీసుకొచ్చింది' అని పేర్కొన్నారు.

# ఆటలతో చదువులను అనుసంధానించాలి

కోతలు విధించొద్దు. మా ఊరి నుంచి ఒక అమ్మాయి కష్టపడి ప్రాక్టీస్ చేసి జపాన్ వెళ్లి స్కేటింగ్‌లో పతకం తెచ్చింది. అలాంటివారు ప్రతి ఊళ్లోనూ ఉన్నారు" అని చెప్పారు.

### అమరావతిలో స్పోర్ట్స్ సిటీ: మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

రాబోయే 50 ఏళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అమరావతిలో రెండువేల ఎకరాల్లో భారీ స్పోర్ట్స్ సిటీని నిర్మించేందుకు సీఎం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. తిరుపతిలోనూ క్రీడా ప్రాంగణాలు, ఆడిటోరియంల నిర్మాణానికి స్థలాలు కేటాయించామన్నారు. "నెల్లూరు పరిసర ప్రాంతాల్లో సుమారు 1,000 ఎకరాల్లో క్రీడా సామగ్రి తయారీ యూనిట్ ఏర్పాటుకు రష్యా ప్రతినిధులతో, కేంద్రంతో సీఎం చర్చలు జరుపుతున్నారు. జడ్పీ స్కూళ్లలోని మైదానాలను సీఎస్సార్ నిధులతో అభివృద్ధి చేయాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ నిర్ణయించారు" అని చెప్పారు. వైకాపా ప్రభుత్వంలో 'ఆడుదాం ఆంధ్రా' పేరుతో వాళ్లే ఆడుకున్నారు తప్ప క్రీడాకారులను ప్రోత్సహించలేదని గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర విమర్శించారు.

ఎమ్మెల్యేలకు సైతం క్రీడలు నిర్వహించి, వారిని మైదానం బాట పట్టించిన ఘనత స్పీకర్ అయ్యన్నపాత్రుడిదేనని శాప్ ఛైర్మన్ రవినాయుడు ప్రశంసించారు. వేదికపై నలుగురు క్రీడా మంత్రులు (అయ్యన్నపాత్రుడు, సోమిరెడ్డి, కొల్లు రవీంద్రలు గతంలో క్రీడల మంత్రులుగా పనిచేశారు) ఉండడం విశేషమని చమత్కరించారు.

### విజేతలకు నగదు బహుమతులు

తిరుపతిలో జరిగిన ఫైనల్స్‌కు 9,911 మంది క్రీడాకారులు చేరుకోగా.. వారిలో 378 మంది విజేతలుగా నిలిచారు. వీరికి రూ.92 లక్షల బహుమతులను అతిథులు అందజేశారు. అంతర్జాతీయ, జాతీయ స్థాయిల్లో పతకాలు సాధించిన 264 మంది క్రీడాకారులకు రూ.8.80 కోట్ల నగదు ప్రోత్సాహకాలను పంపిణీ చేశారు. పారా క్రీడల్లో పతకాలు సాధించిన క్రీడాకారులు చెక్కు అందుకునే సమయంలో భావోద్వేగానికి గురయ్యారు.

# విశాఖలో అంతర్జాతీయ స్థాయి ఆసుపత్రి..

ఎదుగుతున్న విశాఖలో, ఈ ప్రపంచ స్థాయి వైద్య సంస్థ రాక ఆరోగ్య రంగానికి మరింత బలాన్ని చేకూర్చనుంది. నగరంలోని ఎండాడ ప్రాంతంలో నిర్మించనున్న ఈ ఆసుపత్రికి రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ సోమవారం శంకుస్థాపన చేయనున్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే, రాష్ట్ర ప్రజలు ఇకపై అత్యున్నత వైద్యం కోసం హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లాల్సిన అవసరం గణనీయంగా తగ్గనుంది.

### భారీ పెట్టుబడి, ఉపాధి అవకాశాలు

విశాఖలో ఏర్పాటు చేస్తున్న ఏఐజీ ఆసుపత్రి ద్వారా సంస్థ రాబోయే ఐదేళ్లలో దశలవారీగా రూ.2,000 కోట్ల భారీ పెట్టుబడి పెట్టనుంది. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 9,000 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. నిర్మాణం పూర్తయ్యే నాటికి ఆసుపత్రి మొత్తం సామర్థ్యం వెయ్యి పడకలకు చేరుకుంటుంది. ఔట్ పేషెంట్ విభాగం (ఓపీడీ) ద్వారా రోజుకు 5,000 మందికి పైగా రోగులకు వైద్య సేవలు అందించేలా దీనిని తీర్చిదిద్దుతున్నారు. ఈ ప్రాజెక్టు కార్యరూపం దాల్చిన తర్వాత సుమారు 1000 మంది డాక్టర్లు ఇక్కడ సేవలు అందించనున్నారు.

### ప్రాజెక్టు స్వరూపం, నిర్మాణ ప్రణాళిక

విశాఖలోని ఎండాడలో మొత్తం 9 ఎకరాల విస్తీర్ణంలో ఈ ఆసుపత్రి క్యాంపస్‌ను, మరో 2.5 ఎకరాల్లో నర్సింగ్ కళాశాలను నిర్మించనున్నారు. వైద్య సేవలు, శిక్షణ, పరిశోధనలతో పాటు రోగులు, వారి కుటుంబ సభ్యులకు అవసరమైన అన్ని సదుపాయాలతో కూడిన సమగ్ర హెల్త్‌కేర్ ఎకోసిస్టమ్‌ను ఒకేచోట ఏర్పాటు చేయడం ఈ ప్రాజెక్టు ప్రత్యేకత.

మొదటి దశలో టవర్-ఏ, టవర్-బి నిర్మాణాలను 650 పడకల సామర్థ్యంతో చేపట్టి, 2028 అక్టోబర్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. రెండో దశలో టవర్-సి నిర్మాణాన్ని 350 పడకల సామర్థ్యంతో మరో రెండేళ్లలో పూర్తి చేస్తారు. హైదరాబాద్‌లోని ఏఐజీ తరహాలోనే ఇక్కడ కూడా 8 సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్‌తో పాటు 50కి పైగా వైద్య ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేయనున్నారు. వీటితో పాటు ప్రత్యేక మాతా శిశు విభాగం కూడా ఉంటుంది.

### పరిశోధన, శిక్షణకు పెద్దపీట

వైద్య సేవలతో పాటు విద్య, పరిశోధనలకు ఏఐజీ పెద్దపీట వేస్తోంది. ఇందులో భాగంగా నర్సింగ్ కళాశాల, సిబ్బందికి హాస్టల్, పారామెడిక్ సిబ్బందికి శిక్షణా కేంద్రం, 500 సీట్ల సామర్థ్యంతో ఆడిటోరియం నిర్మించనున్నారు. క్లినికల్ వ్యవస్థలోనే రీసెర్చ్ ల్యాబ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సెంటర్‌ను ఏర్పాటు చేయనుండటం విశేషం. విజిటింగ్ ఫ్యాకల్టీ, వైద్యుల కోసం వసతితో పాటు రోగుల సహాయకుల కోసం తక్కువ ఖర్చుతో కూడిన వసతి సౌకర్యాలు కూడా కల్పిస్తారు.

వైద్య రంగంలో 30 ఏళ్లకు పైగా అనుభవం ఉన్న ఏఐజీ, ప్రపంచంలోనే అతిపెద్ద గ్యాస్ట్రోఇంటెస్టైనల్ ఎండోస్కోపీ యూనిట్‌గా గుర్తింపు పొందింది. ఈ ఆసుపత్రి రాకతో విశాఖ హెల్త్‌కేర్ హబ్‌గా మారడమే కాకుండా, ఉత్తరాంధ్రతో పాటు ఒడిశా సరిహద్దు ప్రాంతాల ప్రజలకు కూడా అత్యున్నత వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి.

# క్రీడాకారులను తీర్చిదిద్దిన కృష్ణారావు



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఆగస్టు 30)

ఫిజికల్ డైరెక్టర్‌గా పదవీ విరమణ చేస్తున్న పాపినేని కృష్ణారావును పట్టభద్రుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. సంఘం అధ్యక్షుడు ప్రత్తి వెంకట సుబ్బారావు కృష్ణారావుకు శాలువా కప్పి మెమెంటో అందజేసి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో ఎంతోమంది క్రీడాకారులను తీర్చిదిద్ది, విద్యార్థుల అభివృద్ధికి కృష్ణారావు చేసిన సేవలు అభినందనీయమన్నారు. పదవీ విరమణ అనంతరం శేష జీవితాన్ని ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలకు అంకితం చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు గొడవర్తి రామకృష్ణ, భవాని శంకర్, సుబ్రహ్మణ్యం, శ్రీనివాసరావు, దక్షిణామూర్తి తదితరులు పాల్గొన్నారు.

# రెండోసారి నారా లోకేష్ చేతులు మీదగా ఉత్తమ కార్యకర్త అవార్డు అందుకున్న గడ్డం ఆదినారాయణ






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 30)

ఒంగోలు నియోజకవర్గం 15వ డివిజన్ అధ్యక్షుడు గడ్డం ఆదినారాయణ రెండోసారి ఉత్తమ కార్యకర్త అవార్డును అందుకున్నారు. తొలిసారి ఒంగోలు నియోజకవర్గ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్న ఆదినారాయణ, శుక్రవారం ఒంగోలు పర్యటనకు వచ్చిన రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా మరోసారి ఉత్తమ కార్యకర్త అవార్డును స్వీకరించారు. పార్టీకి అందిస్తున్న తన సేవలను గుర్తించి ప్రోత్సహించిన ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావుకు గడ్డం ఆదినారాయణ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం మరింతగా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

# మార్కాపురం ఎస్సి హాస్టల్‌లో మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ఆకస్మిక తనిఖీ



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఆగస్టు 30)

మార్కాపురం పట్టణంలోని ఎస్సి బాలికల హాస్టల్‌లో ఆదివారం రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు టిఫిన్ ఆలస్యంగా పెట్టడం పట్ల సిబ్బందిపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. హాస్టల్లో పారిశుద్ధ్య నిర్వహణ, విద్యార్థులకు సకాలంలో యూనిఫామ్, స్వెటర్, నైట్ డ్రెస్, టవళ్ళు ఇవ్వకపోవడం పట్ల వార్డెన్, డీడీపై మంత్రి అసహనం వ్యక్తం చేచేశారు. పకడ్బందీగా మెనూ అమలు చేయాలన్నారు. అనంతరం విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణ పట్ల మంత్రి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఎస్సీ హాస్టళ్లకు అవుట్సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా శానిటేషన్ సిబ్బందిని నియమించామని తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రూ. 143 కోట్లతో ఎస్సి సంక్షేమ హాస్టళ్లకు మరమ్మతులు చేశామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక సంక్షేమ హాస్టళ్లు, గురుకులాల విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. పేద విద్యార్థుల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి స్వామి తెలిపారు.

# సీఎం చంద్రబాబు పర్యటన నేపథ్యంలో ట్రాఫిక్ మళ్లింపు డిఎస్పీ యు నాగరాజు




(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఆగస్టు 30)

మార్కాపురం జిల్లా పరిధిలోని వెలుగొండ ప్రాజెక్టును సీఎం చంద్రబాబు నాయుడు ఈనెల 31న ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ను మళ్లించేందుకు చర్యలు చేపట్టినట్లు మార్కాపురం డీఎస్పీ నాగరాజు తెలిపారు. డీఎస్పీ మీడియాతో మాట్లాడుతూ ఈ నెల 31వ తేదీన ఉదయం 5 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు వాహనాల దారి మళ్లింపు ఉంటుందన్నారు. నాలుగు మార్గాల్లో వాహనాల రాకపోకలు సాగించాలని సూచించారు. గుంటూరు నుంచి ఆత్మకూరు వెళ్లే వాహనదారులు గిద్దలూరు మీదుగా నంద్యాల వైపు వెళ్లి, అక్కడి నుంచి ఆత్మకూరు వెళ్లాలన్నారు. దేవరాజుగట్టు నుంచి చిన్న దోర్నాల వైపు వెళ్లే వాహనదారులకు రహదారి నిషేధించినట్లు తెలిపారు. శ్రీశైలం నుంచి వచ్చే, వెళ్లే వాహనాలు దోర్నాల టౌన్లోకి వెళ్లకుండా బైపాస్ రోడ్డు నుంచి రాకపోకలు జరపాలి. ఆత్మకూరు వైపు వెళ్లే వాహనదారులు గిద్దలూరు మీదుగా నంద్యాల వైపు వెళ్లి, అక్కడినుంచి ఆత్మకూరు వైపు వెళ్లాలన్నారు. ఆత్మకూరు నుంచి గుంటూరు, శ్రీశైలం వైపు వెళ్లే వాహనదారులు నంద్యాల నుంచి గిద్దలూరు మీదుగా వెళ్లాలని సూచించారు.

# వెలిగొండ ప్రాజెక్ట్ పై ట్రైల్ రన్ సక్సెస్

పశ్చిమ ప్రాంత ప్రజల నిరిక్షణ సోమవారం సాకారం కాబోతున్న చారిత్రాత్మక మధురమైన ఘట్టం. నల్లమల సాగర్‌కు సోమవారం చంద్రబాబు నీటిని విడుదల చేయనున్న నేపథ్యంలో ఏంతో ఉత్కంఠతో ఎదురు చూస్తున్న పశ్చిమ ప్రాంత ప్రజలు ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి తొలి అడుగులు వేసిన సిఎం చంద్రబాబు రేపు ప్రారంభం కూడా చేయనుండటంతో ఇదో చారిత్రాత్మక ఘట్టంగా టీడీపీ శ్రేణులు భావిస్తున్నాయి. ఆ మదుర క్షణాలను మీతో గడిపేందుకు రేపు వస్తున్నానని ప్రాజెక్టు వద్ద కలుద్దామంటూ సిఎం చంద్రబాబు సైతం పశ్చిమ ప్రాంత ప్రజలకు సందేశం పంపడం పై పశ్చిమ ప్రాంత రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తమ కష్టాలు రేపటితో తీరిపోతాయని వెలుగొండ రాక తమ జీవితాల్లో వెలుగుల బాట అని పశ్చిమ ప్రాంత ప్రజలు చాటి చెబుతున్నారు. వెలుగొండ ప్రాజెక్ట్ పశ్చిమ ప్రాంత ప్రజల హృదయాల్లో ఓ సెంటిమెంట్ కావడంతో ఉద్వేగంతో రేపటి ప్రారంభం కోసం ఈ ప్రాంత ప్రజలు వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నారు.











## కరువు నేలకు కృష్ణమ్మ రావాలన్న మా నాన్న కల సాకారం

నామకరణం చేయడం తమ కుటుంబానికి అపూర్వ గౌరవమని పేర్కొన్నారు. ఆగస్టు 31న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా నీటి విడుదల జరగడం చారిత్రాత్మక ఘట్టమన్నారు. ప్రాజెక్టును పూర్తి చేసి పశ్చిమ ప్రకాశం ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చుతున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రాజెక్టు కోసం కృషి చేసిన ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఇంజనీర్లు, రైతులు, ఉద్యమకారులు, నిర్వాసితులు, ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. కరువు నేల పై కృష్ణమ్మ అడుగుపెట్టే ఈ చారిత్రాత్మక ఘట్టం తమ తండ్రి పూల సుబ్బయ్య ఆశయానికి నిజమైన నివాళి అని ఆయన కుమార్తెలు పేర్కొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా కాన్వాయ్



ఎలాంటి ఆటంకాలు కలగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని, కాన్వాయ్ ప్రారంభం నుంచి ముఖ్యమంత్రి కార్యక్రమం పూర్తయ్యేంత వరకూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా క్రమపద్ధతిలో బందోబస్త్ నిర్వహిస్తూ సీఎం పర్యటనను విజయవంతంగా పూర్తి చేయాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి మార్కాపురం జిల్లా పర్యటనకు పోలీస్ యంత్రాంగం పకడ్బందీగా భద్రత ఏర్పాట్లు చేపట్టిందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ బందోబస్తు నిమిత్తం 1800 మంది పోలీసులను కేటాయించామని జిల్లా ఎస్పీ తెలిపారు.

## వెలిగొండ జలాలతో బద్వేలు నియుజకవర్గ భూములకు కొత్త సిరులు





సుమారు 20 అడుగుల పొడవైన ఎల్‌ఈడీ ఆకృతులను డ్రోన్ల ద్వారా ఆకాశంలో ప్రదర్శించడంతో ప్రజలు ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీసీసీబీ చైర్మన్ మంచూరి సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ వెలిగొండ ప్రాజెక్టు పశ్చిమ ప్రాంత ప్రజల దశాబ్దాల కల అని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంకల్పంతో ఆ కల సాకారం అవుతోందన్నారు. కృష్ణా జలాలు బద్వేలు నియోజకవర్గానికి చేరడం వల్ల పొరుమామిళ్ల, కలసపాడు, కాశీనాయన మండలాల రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని చెప్పారు. సాగునీరు అందుబాటులోకి రావడంతో రైతులు కరువుపై ఆధారపడకుండా పంటలు సాగు చేసుకునే అవకాశం ఏర్పడుతుందని, వ్యవసాయంతో పాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని తెలిపారు. వెలిగొండ జలాలు రైతుల పొలాల్లోకి చేరితే ఈ ప్రాంతంలో పచ్చదనం పెరిగి, రైతుల జీవితాల్లో ఆర్థిక వెలుగులు నిండుతాయని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గతంలో వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి, ఇప్పుడు అదే ప్రాజెక్టును ప్రారంభించడం చారిత్రాత్మకమని సూర్యనారాయణరెడ్డి అన్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చిన తరువాత కరువు ప్రాంతాలకు శాశ్వతంగా సాగునీటి భద్రత ఏర్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

### ఆకాశంలో వెలిగిన వెలిగొండ వైభవం

డ్రోన్‌లతో నిర్వహించిన ఎల్‌ఈడీ ప్రదర్శనలో వెలిగొండ ప్రాజెక్టు, కృష్ణా జలాలు, సాగునీటి ప్రయోజనాలను ప్రతిబింబించే దృశ్యాలను ఆకాశంలో ఆవిష్కరించారు. సాయంత్రం చీకట్లు కమ్ముకున్న వేళ ఆకాశంలో వెలుగులు విరజిమ్ముతూ సాగిన ప్రదర్శన స్థానికులను విశేషంగా ఆకట్టుకుంది. పిల్లలు, మహిళలు, యువతతో పాటు పెద్ద సంఖ్యలో రైతులు ఈ కార్యక్రమాన్ని ఆసక్తిగా వీక్షించారు. ఈ కార్యక్రమంలో బద్వేలు ఆర్డీఓ చంద్రమోహన్, అధికారులు, మార్కెట్ యార్డు కమిటీ చైర్ పర్సన్ సుప్రియ, స్థానిక కూటమి పార్టీ నాయకులు, రైతు సంఘాల ప్రతినిధులు, ఆయకట్టు రైతులు, మహిళలు, యువత, తదితరులు పాల్గొన్నారు.

## శాంతి, ప్రేమ, ఆనందం సమాజానికి పంచడమే మానవతే సేవా సంస్థ లక్ష్యం





నూతన జిల్లా అధ్యక్షులుగా ముప్వల పార్థసారథి, జిల్లా కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ముప్వల పార్థసారథి మాట్లాడుతూ జిల్లాలో మరిన్ని శాఖల ఏర్పాటుకు సమాజానికి మరిన్ని సేవలు కొనసాగింపుకు కృషి చేస్తానని చెప్పారు. ముందుగా పొదిలి పట్టణంలో ప్రపంచ శాంతిని కోరుతూ మానవతా సేవా సంస్థ ప్రతినిధులు, సభ్యులు, ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. శివాలయం ఆవరణలో పంచాయతీ కార్మికులకు కూరగాయలను పంపిణీ చేశారు. ఎస్‌వికెపి డిగ్రీ కళాశాల వ్యవస్థాపకులు ముప్వల శ్రీహరిరావు విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. మూడు కుటుంబాలకు ఏపీఆర్ గ్రూప్స్ అధినేత ఆవుల కృష్ణారెడ్డి చేతుల మీదుగా నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మానవతా సేవా సంస్థ పొదిలి చైర్మన్ కాటూరి వెంకటనారాయణ బాబు, మాజీ జిల్లా అధ్యక్షులు కాకునూరి యలమందరెడ్డి, పొదిలి మండల కన్వీనర్ కల్లం వెంకట సుబ్బారెడ్డి, అధ్యక్షులు సోమిశెట్టి చిరంజీవి, సెక్రటరీ చిత్తంశెట్టి వెంకటకృష్ణారావు, కోశాధికారి బండి అశోక్, ఉపాధ్యక్షుడు భూమా సుమంత్, రాష్ట్ర నలుమూలల నుండి విచ్చేసిన మానవత సంస్థ జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు, చైర్మన్లు, కన్వీనర్లు, పొదిలి పట్టణ సభ్యులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా ప్రధాన కార్యదర్శి ఎర్రంపల్లి కిరణ్మయి, మహిళా నాయకురాలు వరికూటి శిరీష, కార్యాలయ స్థల దాత వెలిశెట్టి వెంకటేశ్వర్లు, వినోద్ రాజు, మామిడి వెంకటేశ్వర్లు, మేడ నరసింహారావు, రావూరి ప్రసాదు, రాష్ట్రంలోని పలు జిల్లాల శాఖల ప్రతినిధులు, జిల్లాలోని పలు మండలాల శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.











## ఎమ్మెల్యే ఏలూరి ఆదేశాలతో పర్చూరు చెరువు ఆధునికీకరణ పనులు

సాగర్ జలాలు రానున్న నేపథ్యంలో ముమ్మర ఏర్పాట్లు
తాగునీటి సమస్యకు పరిష్కారం
చెరువులు నింపేందుకు సన్నద్ధం



**(షణ్ముఖ వెలుగు, పర్చూరు, ఆగస్టు 30)**

పర్చూరు నియోజకవర్గంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చర్యలు చేపట్టారు. మరో రెండు మూడు రోజుల్లో సాగర్ జలాలు నియోజకవర్గంలోకి రానున్న నేపథ్యంలో చెరువులను నింపేందుకు అధికారులు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు పర్చూరు చెరువు ఆధునికీకరణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. చెరువులో పేరుకుపోయిన పూడికను తొలగించడంతో పాటు కట్టలను బలోపేతం చేస్తున్నారు. చెరువు పరిసరాల్లో విస్తరించిన చిల్ల చెట్లను తొలగిస్తున్నారు. సాగర్ జలాలు చేరేలోగా చెరువును నీటి నిల్వకు అనుకూలంగా సిద్ధం చేయాలని ఎమ్మెల్యే ఏలూరి అధికారులను ఆదేశించారు. సాగర్ జలాలను సమర్థంగా వినియోగించుకుని నియోజకవర్గంలోని చెరువులను నింపడం ద్వారా తాగునీటి ఇబ్బందులకు పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే ఏలూరి సూచించారు. నీరు చేరేలోగా పనులను పూర్తి చేసేందుకు అధికారులు యంత్రాలతో పనులను వేగవంతం చేశారు. దీంతో పర్చూరు చెరువు ఆధునికీకరణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి.

## ఈశ్వర్ రెడ్డి నగర్‌ను గంజాయి రహిత ప్రాంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

సీఐ కొండారెడ్డి



**(షణ్ముఖ వెలుగు, ప్రొద్దుటూరు, ఆగస్టు 30)**

గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణాను అరికట్టడమే లక్ష్యంగా ప్రొద్దుటూరు ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఈశ్వర్‌రెడ్డి నగర్‌లో అవగాహనా సదస్సు నిర్వహించారు. కడప జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు, ప్రొద్దుటూరు ఏఎస్పీ విభూకృష్ణ పర్యవేక్షణలో ఒకటో పట్టణ సీఐ కొండారెడ్డి నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఒకటో పట్టణ సీఐ కొండారెడ్డి స్థానిక ప్రజలు, యువతను ఉద్దేశించి మాట్లాడుతూ గంజాయి, మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే తీవ్ర అనర్థాలను, యువత భవిష్యత్తుపై వాటి దుష్ప్రభావాలను సమగ్రంగా వివరించారు. యువత చెడు వ్యసనాల బారిన పడకుండా తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈశ్వర్‌రెడ్డి నగర్‌ను సంపూర్ణ గంజాయి రహిత ప్రాంతంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని సీఐ కొండారెడ్డి పిలుపునిచ్చారు. తమ ప్రాంతంలో గంజాయి అమ్మకాలు, వినియోగం లేదా అక్రమ రవాణాకు సంబంధించి ఎలాంటి సమాచారం ఉన్నా వెంటనే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఆయన స్పష్టం చేశారు. ఈ అవగాహనా సదస్సులో స్థానిక పోలీస్ సిబ్బంది, ఈశ్వర్ రెడ్డి నగర్ ప్రజలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎయిడెడ్ జూనియర్ కళాశాలల సమస్యలు పరిష్కరించాలి

మంత్రి నారా లోకేష్‌కు వినతి



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 30)**

రాష్ట్రంలోని ఎయిటెడ్ జూనియర్ కళాశాలలో కూడా ప్రభుత్వ జూనియర్ కళాశాల మాదిరిగా విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం అమలు చేయాలని ఒంగోలు పర్యటనకు వచ్చిన విద్యా, ఐటి ఎలక్ట్రానిక్ శాఖ మంత్రి నారా లోకేష్‌కి ఒంగోలు వినతి పత్రం అందజేసిన ఆంధ్రప్రదేశ్ ఎయిటెడ్ జూనియర్ కళాశాల ఉద్యోగుల సంఘం ట్రెజరర్ పి లాభాను, అనంతరం మాట్లాడుతూ ఎయిటెడ్ కళాశాలలో చదివే పేద విద్యార్థులకు, గ్రామీణ ప్రాంతాల నుండి కళాశాలకు వస్తున్నందున, ఉత్తీర్ణశాతం పెంచేందుకు మధ్యాహ్న భోజనం అమలు చేయాలని, ఉచిత పాఠ్యపుస్తకాలు, సిపిఎస్ అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# వెలుగొండ నిర్వాసితులను అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకోవాలి

ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్







(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఆగస్టు 30)

వెలుగొండ ప్రాజెక్టు ముంపు గ్రామాలకు కేటాయించిన పునరావాస ప్రాంతాల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించకుండా నిర్వాసితులను బలవంతంగా తరలించడం తగదని వెలుగొండ ప్రాజెక్టు నిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేశారు. పునరావాస కాలనీల్లో తాగునీరు, విద్యుత్, రహదారులు, డ్రైనేజీ వంటి కనీస సదుపాయాలు కూడా పూర్తిస్థాయిలో అందుబాటులో లేవని వారు తెలిపారు. ముందుగా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి, నిర్వాసితులకు పూర్తి స్థాయిలో న్యాయం చేసిన తర్వాతే తరలింపు ప్రక్రియ చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే నిర్వాసిత కుటుంబాల్లో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ప్యాకేజీ అందజేయాలని వారు కోరారు. తమకు ఎదురవుతున్న సమస్యలు, పునరావాస ప్రాంతాల్లో నెలకొన్న ఇబ్బందులను ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి తాటిపర్తి చంద్రశేఖర్ దృష్టికి నిర్వాసితులు తీసుకెళ్లారు.

## రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల సమన్వయ సమావేశం





(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, ఆగస్టు 30)

మైదుకూరు తహసీల్దార్ కార్యాలయంలో శనివారం పలు రాజకీయ పార్టీల నాయకులు, ప్రతినిధులతో ఎన్నికల అధికారులు ప్రత్యేక సమన్వయ సమావేశం నిర్వహించారు. రాబోయే ఎన్నికల ప్రక్రియల నిర్వహణ, బూత్ స్థాయిల పునర్వ్యవస్థీకరణ, ఓటర్ల జాబితా సవరణ తదితర అంశాల పై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశానికి ఎన్నికల అధికారి సమక్షంలో మైదుకూరు, దువ్వూరు, చాపాడు మండలాల తహసీల్దార్లు హాజరై ఎన్నికల నిబంధనలు, అధికార యంత్రాంగం చేపడుతున్న ముందస్తు చర్యలను వివరించారు. నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ పూర్తి చేసేందుకు అన్ని రాజకీయ పార్టీలు పూర్తిస్థాయిలో సహకరించాలని అధికారులు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున రాష్ట్ర సోషల్ మీడియా జాయింట్ సెక్రటరీ గోవిందు, రవి శంకర్‌రెడ్డి, తెలుగుదేశం పార్టీ తరఫున మైదుకూరు అసెంబ్లీ కో-ఆర్డినేటర్ ఆసీఫ్ హుస్సేన్, పట్టణ ప్రధాన కార్యదర్శి రాకెట్ రఫీ, తదితర నాయకులు పాల్గొన్నారు. ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు, పోలింగ్ కేంద్రాల వద్ద వసతులు, ఎన్నికల నిబంధనల అమలుపై ఆయా పార్టీల నాయకులు అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు సజావుగా సాగేందుకు అధికారులకు ఎల్లవేళలా సహకరిస్తామని నాయకులు స్పష్టం చేశారు.

# వెలుగొండ ప్రాజెక్ట్ నిర్మాణంలో క్రెడిట్ చోరీకి పాల్పడుతున్న టిడిపి, వైసిపి పార్టీలు

**కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ప్రాజెక్ట్ 80 శాతం పూర్తి**
**నిర్వాసితుల నోట్లో మట్టి కొట్టిన డబుల్ ఇంజన్ సర్కార్**
**ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా**



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఆగస్టు 30)

పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్ నిర్మాణంలో క్రెడిట్ చోరీకి తెదేపా, వైకాపా పార్టీలు పోటీ పడుతున్నాయని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే 80 శాతం ప్రాజెక్టు పనులు పూర్తి అయినాయని, మిగిలిన 20 శాతం పనులు పూర్తి చేయడానికి వైకాపా, తెదేపా పార్టీలకు మూడు దశాబ్దాల సమయం పట్టిందని, ఇంకా ప్రాజెక్టు పూర్తిస్థాయిలో పూర్తికాలేదని సైదా అన్నారు. అపర భగీరథుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి మానస పుత్రిక వెలుగొండ ప్రాజెక్ట్ అని, కాంట్రాక్టర్ల నుండి కమిషన్లు దండుకున్నారే తప్ప టిడిపి, వైసిపి పార్టీలు చేసింది ఏమీ లేదన్నారు. ప్రచార ఆర్భాటం, అభూత కల్పనలు, అబద్ధపు ప్రచారాలతో హోరెత్తించడంలో టిడిపి, వైసిపి పార్టీలు పోటీ పడుతున్నాయని ఆయన తీవ్రంగా విమర్శించారు. డబల్ ఇంజన్ సర్కార్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ప్రాజెక్ట్ నిర్మాణానికి సర్వం త్యాగం చేసి, ఉన్న ఊరిని, నీడనిచ్చిన ఇంటిని, తిండి పెట్టిన భూమిని విడిచి ఉట్టి చేతులతో మూట, ముళ్ల సర్దుకుని, పిల్లాపాపలతో, వృద్ధులైన తల్లిదండ్రులతో ఎద్దు, బర్రె, మేక, గొర్రె, కోడి, కుక్క తదితర పశు సంపదతో కన్నీటితో పట్టణం బాట పట్టిన నిర్వాసితులను ఆదుకోవాలని సైదా హితవు పలికారు. 2013 భూ నిర్వాసితుల చట్టం ప్రకారం ప్రాజెక్టు పూర్తయ్యేనాటికి 18 సంవత్సరాల నిండిన సుమారు 1500 మందికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ని ఒక్కొక్కరికి 12 లక్షల 50 వేల రూపాయలు చొప్పున ఇవ్వవలసి ఉందని,ముష్టి వేసినట్టు రెండు లక్షలు ఇస్తాం వెళ్లిపోండి అని మాట్లాడటండబుల్ ఇంజిన్ సర్కార్ ప్రభుత్వానికి తగదనీ సైదా అన్నారు. మాయ మాటలతో, అబద్ధాలతో ప్రజలను ఎంతో కాలం నమ్మించలేర నీ రానున్న ఎన్నికలలోమార్కాపూర్ ప్రాంత ప్రజలు వెన్నుపోటు పార్టీకి, గొడ్డలి పార్టీకి తగిన బుద్ధి చెప్తారనీ సైదా నిశితంగా విమర్శించారు.

# పశ్చిమ ప్రాంత ప్రజల చిరకాల స్వప్నం మూడు దశాబ్దాల కల నెరవేరబోతుంది

**వెలిగొండ ప్రాజెక్టు ట్రయల్ రన్ పరిశీలించిన ఎమ్మెల్యే ఏలూరి**
**ప్రాజెక్టును పూర్తి చేసిన దార్శనికుడు సీఎం చంద్రబాబు**
**ఉమ్మడి ప్రకాశం జిల్లా తరఫున ప్రత్యేక ధన్యవాదాలు**

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఆగస్టు 30)



పశ్చిమ ప్రాంత ప్రజల చిరకాల స్వప్నమైన వెలిగొండ ప్రాజెక్టు మూడు దశాబ్దాల కల నెరవేరబోతుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. వెలిగొండ పూల సుబ్బయ్య ప్రాజెక్టు ట్రయల్ రన్ను మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, నిమ్మల రామానాయుడు, అనగాని సత్యప్రసాద్‌లతో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం కృష్ణమ్మకు జలహారతి ఇచ్చారు. ఈ సందర్భంగా ఏలూరి మాట్లాడుతూ వెలిగొండ ప్రాజెక్టు పూర్తితో పశ్చిమ ప్రకాశం ప్రాంత ప్రజల సాగు, తాగునీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం లభించనుందని తెలిపారు. మూడు దశాబ్దాలుగా ప్రజలు ఎదురుచూస్తున్న కల సాకారం అవుతున్న తరుణంలో ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రాజెక్టును పూర్తి చేయడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చూపిన చిత్తశుద్ధి, దార్శనికతను కొనియాడారు. వెలిగొండ ప్రాజెక్టును గెజిట్‌లో చేర్చేందుకు అప్పట్లో ప్రతిపక్ష ఎమ్మెల్యేలుగా ఢిల్లీ వెళ్లి కేంద్ర జలశక్తి శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌ను కలిసి చేసిన ప్రయత్నాలను ఏలూరి గుర్తు చేసుకున్నారు. ప్రాజెక్టు కోసం అప్పటి నుంచి సాగించిన పోరాటం, నేడు కృష్ణమ్మ జలాలను ప్రాజెక్టులోకి తీసుకొచ్చే స్థాయికి చేరుకోవడం సంతృప్తినిస్తోందన్నారు. వెలిగొండ పూల సుబ్బయ్య ప్రాజెక్టును పూర్తి చేసిన దార్శనికుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడేనని ఏలూరి పేర్కొన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజల తరఫున చంద్రబాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రాజెక్టు పూర్తితో మెట్ట ప్రాంతాల్లో సాగు విస్తరించడంతో పాటు తాగునీటి సమస్యలు తీరనున్నాయని చెప్పారు.

### సభ ఏర్పాట్ల పరిశీలన

అనంతరం దోర్నాల మండలం గట్టువానిపల్లిలో నిర్వహించనున్న బహిరంగ సభ ఏర్పాట్లను ఎమ్మెల్యే ఏలూరి పరిశీలించారు. జిల్లా కలెక్టర్, అధికారులతో మాట్లాడి సభా ప్రాంగణం, ప్రజలకు అవసరమైన వసతులు, రాకపోకలు, భద్రత తదితర ఏర్పాట్లపై సమీక్షించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, ఎమ్మెల్యేలు పులివర్తి నాని, కందుల నారాయణరెడ్డి, విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# క్రీడా పురస్కార అవార్డు అందుకున్న మద్దిపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 30)

జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం వారిచే అందించబడే క్రీడా ప్రతిభా అవార్డ్స్ 2025 - 26 సంవత్సరం లో స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి మరియు జాతీయస్థాయి టోర్నమెంటులో అత్యధిక క్రీడాకారులు పాల్గొని మరియు ప్రతిభ కనపరిచిన జిల్లాలో ని 5 స్కూళ్లను విద్యాశాఖ ఎంపిక చేయడం జరిగింది. ఈ ఎంపిక ప్రక్రియలో గవర్నమెంట్ హై స్కూల్ మద్దిపాడు మూడవ స్థానం పొందింది. క్రీడా దినోత్సవం సందర్భంగా శనివారం ఒంగోలులోని డిఆర్ఆర్ఎం స్కూల్ లో విద్యాశాఖ, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి సివి రేణుక ఆధ్వర్యంలో క్రీడా ప్రతిభ పురస్కారాలను మద్దిపాడు పాఠశాల పి డి లు కే వనజ, జే సౌజన్యలకు అందించారు. జిల్లాస్థాయిలో మూడో స్థానంలో నిలిపిన మద్దిపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల పిడి లను ప్రత్యేకంగా డీఈఓ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు, డీసీబీ సెక్రెటరీ, పీడీలు పాల్గొన్నారు.



# కడప జిల్లా 'మెగా యూత్ ఫోర్స్' కో కన్వీనర్‌గా అక్కి దాసరి రామారావు నియామకం

**మెగా ఫ్యామిలీకి ఎల్లవేళలా రుణపడి ఉంటా**
**అక్కి దాసరి రామారావు**
**జిల్లా వ్యాప్తంగా హర్షం వ్యక్తం చేసిన అభిమానులు**





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, కడప, ఆగస్టు 30)

కడప జిల్లా 'మెగా యూత్ ఫోర్స్' కమిటీలో కీలక పరిణామం చోటుచేసుకుంది. జిల్లా కో కన్వీనర్‌గా ప్రముఖ సామాజిక కార్యకర్త, మెగా అభిమాని అక్కి దాసరి రామారావు ఎంపికయ్యారు. ఈ మేరకు హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయనకు నియామక బాధ్యతలు అప్పగించారు. మెగా యూత్ ఫోర్స్ గౌరవ చైర్మన్ శ్రీమతి కొణిదెల సుస్మిత , రాష్ట్ర మెగా యూత్ ఫోర్స్ కన్వీనర్ ఏడిద బాబి, అఖిల భారత చిరంజీవి యువత వ్యవస్థాపకులు రవణం స్వామి నాయుడు, కడప జిల్లా స్టేట్ కన్వీనర్ రంజిత్ సుదీర్ఘ ఆలోచనలు, సంయుక్త ఆదేశాల మేరకు రామారావు సేవలను గుర్తించి ఈ ముఖ్యమైన బాధ్యతను కేటాయించారు.

### మెగా ఫ్యామిలీకి ఎల్లప్పుడూ రుణపడి ఉంటా రామారావు

ఈ సందర్భంగా నియామక పత్రం అందుకున్న అనంతరం అక్కి దాసరి రామారావు మాట్లాడుతూ నన్ను నమ్మి కడప జిల్లా కో కన్వీనర్‌గా ఇంతటి పెద్ద బాధ్యతను అప్పగించినందుకు మెగా యూత్ ఫోర్స్ పెద్దలకు, మెగా ఫ్యామిలీకి నా హృదయపూర్వక ధన్యవాదాలు. ఈ పదవిని ఒక బాధ్యతగా స్వీకరిస్తూ, నాయకుల ఆదేశాలకు అనుగుణంగా జిల్లా వ్యాప్తంగా మెగా యూత్ ఫోర్స్ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తాను. మెగా ఫ్యామిలీకి నేను ఎల్లప్పుడూ రుణపడి ఉంటాను. ఇచ్చిన పదవికి పూర్తి స్థాయిలో న్యాయం చేస్తానని మరొకసారి విన్నవించుకుంటున్నాను" అని తెలిపారు. రామారావు కడప జిల్లా కో కన్వీనర్‌గా ఎంపిక కావడం పట్ల జిల్లాలోని అఖిల భారత చిరంజీవి యువత నాయకులు, మెగా అభిమానులు, మిత్రులు తీవ్ర హర్షం వ్యక్తం చేశారు. ఆయనకు ఫోన్ల ద్వారా, సామాజిక మాధ్యమాల వేదికగా శుభాకాంక్షల వెల్లువ కురుస్తోంది.

# కంభంలో సిమెంట్ లారీ దగ్ధం తృటిలో తప్పిన పెను ప్రమాదం





(షణ్ముఖ వెలుగు, కంభం, ఆగస్టు 30)

కంభంలోని కందులాపురం సెంటర్ చెక్‌పోస్ట్ వద్ద బైకును తప్పించే క్రమంలో సిమెంట్ మెటీరియల్‌తో వెళ్తున్న లారీ అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. దాచేపల్లి నుంచి బెంగుళూరుకు సిమెంట్ మెటీరియల్‌తో వెళ్తున్నట్లు డ్రైవర్ మురళీకుమార్ సింగ్ తెలిపారు. డివైడర్‌ను ఢీకొన్న వెంటనే లారీలో మంటలు చెలరేగడంతో డ్రైవర్ అప్రమత్తమై లారీ నుంచి దూకి ప్రాణాలను కాపాడుకున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. క్రేన్ సహాయంతో ప్రమాదానికి గురైన లారీని అక్కడి నుంచి తొలగించారు. సమాచారం అందిన వెంటనే ఫైర్ సిబ్బంది మంటలు అదుపు చేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది.

# ఒంగోలు రిటైల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డ్రగ్స్ పై అవగాహన సదస్సు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 30)

నగరంలోని హోటల్ అభిరాం రెసిడెన్సీ కాన్ఫరెన్స్ హాల్ నందు, ఔషధ తనిఖీ అధికారుల ఆదేశాల మేరకు ఆధ్వర్యంలో ఎన్ఆర్ఎక్స్ డ్రగ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుమారు 150 మంది కెమిస్ట్ సోదరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ఓఆర్సీడీఏ ప్రెసిడెంట్ జి వెంకారెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా ఔషధ తనిఖీ అధికారులు అసిస్టెంట్ డైరెక్టర్ జ్యోతి డ్రగ్స్ ఇన్స్పెక్టర్ కె సురేష్, ఈగల్ టీం (ప్రకాశం జిల్లా) సభ్యులు, సదా వ్యవస్థాపక అధ్యక్షులు డి కృష్ణారెడ్డి, జిల్లా ప్రెసిడెంట్ మధుసూదన్‌రావు, సెక్రటరీ కెవి సత్యనారాయణ, ట్రెజరర్ వి ఏడుకొండలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏడి జ్యోతి మాట్లాడుతూ ప్రస్తుతం ఎక్కువగా దుర్వినియోగం అవుతున్న ట్రామాడోల్ (ట్రామాడోల్) టాబ్లెట్స్ గురించి వివరించారు. ఈ మందులు ఇచ్చేటప్పుడు డాక్టర్ ప్రిస్క్రిప్షన్‌ను క్షుణ్ణంగా పరిశీలించి మాత్రమే అమ్మాలని సూచించారు. కె సురేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎన్ఆర్ఎక్స్ డ్రగ్స్‌తో సహా ఏ మందులైనా ఒంగోలు పట్టణంలోని లైసెన్స్ ఉన్న హోల్ సేల్ షాపుల నుండే కొనుగోలు చేయాలని కోరారు. ఈగల్ టీం అధికారి శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ ఎన్ఆర్ఎక్స్ డ్రగ్స్‌ను విక్రయించేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలని, ప్రిస్క్రిప్షన్ లేకుండా అమ్మితే యువత మత్తుకు బానిసలయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. చివరగా సభ్యుల సందేహాలను అధికారులు నివృత్తి చేశారు.

# స్థానిక బంగారు వ్యాపారులకు, కార్మికులకు అమ్మవారి సాక్షిగా అండగా ఉంటాం

### ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి





(షణ్ముఖ వెలుగు, ప్రొద్దుటూరు, ఆగస్టు 30)

తరతరాలుగా ప్రొద్దుటూరు గుర్తింపుగా ఉన్న స్థానిక బంగారు వ్యాపారాన్ని, స్వర్ణకారులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది. కార్పొరేట్ కంపెనీల పోటీలో స్థానిక వ్యాపారులు, వర్కర్లు నష్టపోకుండా నావంతుగా నిరంతరం అండగా ఉంటాను అని ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి స్పష్టం చేశారు. స్థానిక వ్యాపారుల హక్కులు, ప్రయోజనాల పరిరక్షణకు కట్టుబడి ఉంటానని ఆయన అమ్మవారి సాక్షిగా హామీ ఇచ్చారు. శనివారం ప్రొద్దుటూరు అమ్మవారి శాలలో ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి అధ్యక్షతన బంగారు వ్యాపారులు, గుమస్తాలు మరియు నగల తయారీ కార్మికులతో ఒక ప్రత్యేక విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆర్యవైశ్య సభ అధ్యక్షులు బుసెట్టి రామ్మోహన్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

**కార్పొరేట్, సాంకేతికతతో దెబ్బతింటున్న జీవనోపాధి :** ఈ సందర్భంగా వర్తకులు, కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అసోసియేషన్ ప్రతినిధులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఆన్‌లైన్ వ్యాపారాలు, బహుళజాతి కార్పొరేట్ కంపెనీల రాక వల్ల స్థానిక బంగారు వ్యాపారాలు పూర్తిగా పడిపోయాయని జ్యూవెలరీ అసోసియేషన్ అధ్యక్షుడు కొప్పర్తి మధుసూదన్ వివరించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, కంప్యూటర్ డిజైనింగ్ సాంకేతికత పెరిగిపోవడం వల్ల చేతివృత్తినే నమ్ముకున్న బంగారు నగల తయారీ కార్మికులకు ఉపాధి కరువైందని గోల్డ్ స్మిత్ అసోసియేషన్ అధ్యక్షుడు మహమ్మద్ ఇలియాస్ వాపోయారు. ఆర్యవైశ్య సభ అధ్యక్షులు బుసెట్టి రామ్మోహన్‌రావు మాట్లాడుతూ కార్పొరేట్ సంస్కృతి వల్ల స్థానిక ఆర్థిక వ్యవస్థతో పాటు చిన్న, మధ్య తరహా వ్యాపారులు తీవ్రంగా నష్టపోతున్నారని, వారికి ప్రజాప్రతినిధుల మద్దతు అత్యంత అవసరమని పేర్కొన్నారు. వ్యాపారులు, కార్మికులు తెలిపిన ప్రతి సమస్య పై ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి సానుకూలంగా స్పందిస్తూ వారి సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జ్యూవెలరీ, గోల్డ్ స్మిత్ అసోసియేషన్ల నాయకులు, ఆర్యవైశ్య ప్రముఖులు, పెద్ద సంఖ్యలో గుమస్తాలు, తయారీ కార్మికులు పాల్గొన్నారు.

# టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థి, ఐఐఐటీడీఎం కాంచీపురం డైరెక్టర్ ప్రొఫెసర్

### ఎంవి కార్తీకేయన్ ఉద్యోగ విరమణ

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఆగస్టు 30)

టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కందుకూరు పూర్వ విద్యార్థి, ప్రస్తుతం ఐఐఐటీడీఎం కాంచీపురం డైరెక్టర్‌గా ఉన్న ప్రొఫెసర్ మాచవరం వెంకట కార్తీకేయన్ తన డైరెక్టర్ బాధ్యతల నుండి 27 ఆగస్టు 2026న వైదొలగి, అనంతరం తన మాతృ సంస్థ అయిన ఐఐటీ రూర్కీలో ఈ నెలాఖరున, అనగా 31 ఆగస్టు 2026న అధికారికంగా పదవీ విరమణ పొందనున్నారు. ప్రొఫెసర్ కార్తీకేయన్ తమ విద్యాభ్యాసాన్ని కందుకూరులోని టీఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పూర్తి చేసి, స్వయంకృషి, పట్టుదలతో సాంకేతిక విద్యా రంగంలో అత్యున్నత శిఖరాలను అధిరోహించారు. ఆయన ప్రతిష్టాత్మక ఐఐటీ రూర్కీలో ప్రొఫెసర్‌గా విశిష్ట సేవలందించారు. ఐఐటీ తిరుపతికి తమ విలువైన సేవలను అందించారు. ఐఐఐటీ శ్రీ సిటీకి ఇన్‌ఛార్జ్ డైరెక్టర్‌గా వ్యవహరించారు , ప్రస్తుతం ఐఐటీడీఎం కాంచీపురంకు డైరెక్టర్‌గా దూరదృష్టితో నాయకత్వం వహిస్తున్నారు. మూడు దశాబ్దాలకు పైగా సాగిన ఆయన ప్రస్థానం విద్యా ప్రతిభకు, సంస్థాగత నిర్మాణానికి నిలువెత్తు నిదర్శనం. ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి కూడా దేశంలోని అత్యున్నత సాంకేతిక సంస్థలకు నాయకత్వం వహించగలడని ఆయన నిరూపించారు. ఈ సందర్భంగా టీఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిబ్బంది, విద్యార్థులు, పూర్వ విద్యార్థుల తరపున ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ కార్తీకేయన్‌కి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, ఆయనకు సంతోషకరమైన, ఆరోగ్యకరమైన పదవీ విరమణ జీవితాన్ని ఆకాంక్షించారు.

# ఆర్య వైశ్యులు పై భౌతిక దాడులని ఖండిస్తున్నాం

### బాధితులకి న్యాయం జరిగే వరకు వైశ్య జాతి అంతా అండగా ఉంటాం అంబటి సురేష్‌కు అండగా ఉంటాం

### మహాసభ చైర్మన్ టిజి వెంకటేష్, అధ్యక్షులు ఇల్లూరు లక్ష్మయ్య





(షణ్ముఖ వెలుగు, బద్వేల్, ఆగస్టు 30)

కడప జిల్లా కమలాపురం వాస్తవ్యులు ఆర్య వైశ్య అంబటి సురేష్ పై రౌడీ మూకల భౌతిక దాడులని తీవ్రంగా ఖండిస్తున్నామని కడప జిల్లా ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు వల్లంకొండు వెంకటరమణ, సెక్రటరీ సివి నాగేశ్వరరావు, మీడియా కమిటీ చైర్మన్ మెంటా వెంకట నాగేంద్ర, ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుధాకర్, స్టేట్ యువజన సంఘం సెక్రటరీ గాజులపల్లి నరసింహ తెలిపారు. కమలాపురంలో రైల్వే బ్రిడ్జి పనులు జరుగుతున్నాయి. ఇదే బ్రిడ్జి నిర్మాణం చేస్తున్న ప్రాంతంలో దాదాపు 120 కుటుంబాలు నివసిస్తున్నారు. నష్ట పరిహారం చెల్లించకుండా ఈ స్థలంలో బ్రిడ్జి పనులు చేపట్టారు. నష్ట పరిహారం చెల్లించకుండా పనులు ఎలా చేస్తారు. తక్షణమే అక్కడ నివసిస్తున్న 120 కుటుంబాలకు నష్ట పరిహారం చెల్లించండి అని ప్రశ్నించినందుకు కాంట్రాక్టర్ రౌడీ మూకలతో అంబటి సురేష్ పై దాడి చేయించారన్నారు. విషయం తెలుసుకున్న కడప జిల్లా ఆర్యవైశ్య కార్యవర్గ సభ్యులు కమలాపురం లో అంబటి సురేష్ పై దాడి చేసిన వారి పై తగు చర్యలు తీసుకునేలా చేస్తామన్నారు.




On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

షణ్ముఖ వెలుగు
ePaper
www.shanmukhavelugu.com


## రారండోయ్ జల వేడుక చూద్దాం






(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం ఆగస్టు 30)

పశ్చిమ ప్రకాశం ప్రాంత వాసుల ఆశ, శ్వాసగా ఉన్న వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవ ఘట్టం చూసేందుకు ఆయా గ్రామాల ప్రజలు ఉవ్విళ్లూరుతున్నారు. పల్లె వాసుల ఆకాంక్షలకు అనుగుణంగా యంత్రాంగం రవాణా సౌకర్యంతో పాటు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. మంత్రులు, జిల్లా ప్రజా ప్రతినిధులు గత రెండు రోజులుగా ఇక్కడే ఉండి ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం పైలాన్ ఆవిష్కరించడంతో పాటు కృష్ణమ్మకు జలహారతిని ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమానికి రెండు వేల మంది మహిళలు ప్రత్యేక చీరలు ధరించి హాజరుకానున్నారు. లబ్ధిదారులైన మూడు వేల మంది రైతులు సమ్మతి తెలపగా యర్రగొండపాలెం నుంచి తీసుకొచ్చేందుకు తెదేపా నియోజకవర్గ ఇన్ఛార్జి ఎరిక్షన్‌బాబు ముందుకు వచ్చారు. ప్రత్యేక చీరలు ఇతర రాష్ట్రాల నుంచి తీసుకొస్తున్నట్లు ఆయన శనివారం మంత్రుల దృష్టికి తీసుకొచ్చారు. మార్కాపురం నుంచి 300 బస్సులు, గిద్దలూరు నుంచి 200 వరకు, కనిగిరి నుంచి వంద బస్సులు ఆయా గ్రామాల నుంచి ఏర్పాటు చేస్తున్నారు. తమ జీవనాడి అయిన వెలిగొండను చూడాలనే కాంక్షతో స్వచ్ఛందంగా ప్రజలు తరలి వచ్చేందుకు ఆసక్తి చూపడంతో రవాణా సౌకర్యం కల్పించేందుకు ఎమ్మెల్యేలు ఉగ్ర నరసింహారెడ్డి, నారాయణరెడ్డి, అశోక్‌రెడ్డిలు ముందుకొచ్చారు.

### విశాలంగా సభా ప్రాంగణం

సొరంగాలకు నాలుగు కిలోమీటర్ల దిగువన రెగ్యులేటర్ వద్ద గేట్లు ఎత్తి నల్లమల సాగర్కు సీఎం చంద్రబాబు విడుదల చేయనున్నారు. అనంతరం అక్కడి నుంచి కిలోమీటరు దూరంలో గంటావానిపల్లె వద్ద బహిరంగ సభ నిర్వహించనున్నారు. భారీ షెడ్డుతో పాటు దీనికి అనుబంధంగా ఇరు వైపులా రెండు షెడ్లు వేస్తున్నారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే వారికి భోజనం, మజ్జిగ, తాగునీటి సౌకర్యం కల్పిస్తున్నారు. ఈ ఏర్పాట్ల పర్యవేక్షణకు ప్రత్యేక కమిటీలను నియమించారు. ఒక్కో నియోజకవర్గానికి ఇతర జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేలను బాధ్యులుగా నియమించారు.

## ప్రతిభకు ఘన సత్కారం

### ఎండిఓ రాజ్యలక్ష్మి పదవి విరమణ కార్యక్రమం




(షణ్ముఖ వెలుగు, కొరిశపాడు, ఆగస్టు 30)

మండల పరిషత్ ఎండిఓ గా అత్యుత్తమ సేవలు అందించి, ఆ పదవికి వన్నెతెచ్చిన రాచపూడి మారుతి రాజ్యలక్ష్మి పదవి విరమణ కార్యక్రమం శనివారం అత్యంత ఆర్భాటంగా నిర్వహించారు. మండలంలోని అధికారులందరూ రాజ్యలక్ష్మి దంపతులను శాలువాలు, బొకేలతో ఘనంగా సత్కరించారు. ఒకవైపు సామాన్య ప్రజలతో పాటు మరొకవైపు ఆయా పార్టీలకు చెందిన నాయకులు పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొని రాజ్యలక్ష్మి అందించిన విశేషమైన సేవలను గుర్తు చేసి కొనియాడారు. విధి నిర్వహణలో ఒదిగి ఉండి, అంకితభావంతో పనిచేసి ఆ శాఖ కే గర్వకారణంగా నిలిచారని సభలో పలువురు వక్తలు కొనియాడారు. అందరిని చిరునవ్వుతో ఆప్యాయంగా పలకరిస్తూ ప్రజల సమస్యలు పరిష్కరించారని పేర్కొన్నారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండి ఆదర్శంగా నిలిచారని ప్రశంసించారు. పదవి విరమణ అనంతరం జీవితాన్ని సంతోషంగా గడపాలని ఆకాంక్షిస్తున్నట్లు పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అధికారులు, సిబ్బంది, ఆయా పార్టీల రాజకీయ నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పెళ్లి జంటలకు ఎమ్మెల్యే ఇంటూరి ఆశీర్వాదం

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఆగస్టు 30)





కందుకూరు నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో ఆదివారం జరిగిన శుభకార్యాలకు కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హాజరయ్యారు. వలేటివారిపాలెం మండలం అత్తంటివారిపాలెం గ్రామంలో పులి మాలకొండయ్య, నాగులమ్మ దంపతుల కుమారుడు మార్కండేయులు - అరుణ వివాహ వేడుకలో పాల్గొన్నారు. కలవళ్ల గ్రామంలో మోదేపల్లి కృష్ణయ్య, సులోచన దంపతుల కుమార్తె మాధురి వివాహం సందర్భంగా, నలుగు కార్యక్రమానికి హాజరై, మాధురిని ఆశీర్వదించారు. నలదలపూరు గ్రామంలో కంద్రా శ్రీనివాసరావు, చిన్నమ్మాయి దంపతుల కుమారుడు యశ్వంత్ - కల్పన పెండ్లి కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొని, నూతన దంపతులపై అక్షింతలు వేసి ఆశీర్వచనాలు అందించారు. కందుకూరు మండలం మోపాడు గ్రామంలో కందుల ఏడుకొండలు నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హాజరయ్యారు. ఓగూరులో అల్లం రామనాథం, రేవతి దంపతుల కుమార్తె వివాహం సందర్భంగా నలుగు కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై పెండ్లి కుమార్తెను ఆశీర్వదించారు. ఉలవపాడు మండలం బద్దిపూడి గ్రామంలో కుంచాల కృష్ణ, పద్మ దంపతుల కుమారుడు వేణు-విజయలక్ష్మి వివాహ వేడుకలో ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. నూతన దంపతులిద్దరిని ఆశీర్వదించారు. కరేడు గ్రామంలో రేగలగడ్డ రవి, రమాదేవి దంపతుల కుమారుడు హర్షిత్ - శ్రీలక్ష్మి ల వివాహ మహోత్సవానికి నాగేశ్వరరావు హాజరయ్యారు. కొత్త దంపతులకు ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు ఎమ్మెల్యే వెంట ఉన్నారు.

## వెలిగొండతో మార్కాపురం జిల్లా రూపురేఖలు మారతాయి

### ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 30)

వెనుకబడిన మార్కాపురం ప్రాంతాన్ని జిల్లాగా ఏర్పాటు చేయడంతో పాటు హార్టికల్చర్ హబ్‌లో చేర్చడం, వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి ప్రారంభించే స్థాయికి తీసుకురావడం చంద్రబాబు నాయుడు నాయకత్వంలోనే సాధ్యమైందని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు పేర్కొన్నారు. మార్కాపురం జిల్లా ప్రజలు మూడు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న వెలిగొండ ప్రాజెక్టు కల సాకారం కానుందని, రేపు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవం జరగనుందని చెప్పారు. వై పాలెం, మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి నియోజకవర్గాల ప్రాంతాలలో ప్రజలకు ఇది ఒక చారిత్రక ఘట్టమని ఆయన స్పష్టం చేశారు. వైసీపీ ప్రభుత్వ సమయంలో ప్రాజెక్టుల నిర్వహణ పై నిర్లక్ష్యం వహించిన వైసీపీ నేతలకు వెలిగొండ ప్రాజెక్టు గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తవడంతో మార్కాపురం జిల్లాలో ప్రజల జీవన ప్రమాణాలు, ఆర్థిక పరిస్థితులు, వ్యవసాయ రంగం రూపురేఖలు మారనున్నాయని తెలిపారు.

## బాధిత ఆక్వా రైతు కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ




(షణ్ముఖ వెలుగు, వేటపాలెం, ఆగస్టు 30)

కొత్తపేటకు చెందిన ఆక్వా రైతు చెరుకూరి లక్ష్మీనారాయణ ఇంటిపై శుక్రవారం రాత్రి దుండగులు దాడికి పాల్పడ్డారు. ముసుగులు ధరించి ఇనుప రాడ్లతో వచ్చిన దుండగులు ఇంటి అద్దాలు, పోర్టికోలోని కారును ధ్వంసం చేశారు. ఘటన దృశ్యాలు సీసీ కెమెరాల్లో నమోదయ్యాయి. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య, టీడీపీ నియోజకవర్గ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్ ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. నిందితులను సీసీ కెమెరా దృశ్యాల ఆధారంగా గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయండి

### రాష్ట్ర మంత్రులు నిమ్మల, గొట్టిపాటి, డోలా, కొలుసు

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఆగస్టు 30)



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రేపు చేపట్టనున్న ప్రతిష్టాత్మక పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు పర్యటనకు సంబంధించి మార్కాపురం జిల్లా దోర్నాల మండలం గంటావాని పల్లె వద్ద ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ పర్యటనను అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం, క్షేత్రస్థాయిలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా బహుళ మంత్రిత్వ శాఖల సమన్వయంతో ఏర్పాట్లను ముమ్మరం చేసింది. ఈ నేపథ్యంలో ఆదివారం రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి, గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథిలు సంయుక్తంగా పర్యటన ప్రాంతాన్ని సందర్శించి ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత, జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు, ఎర్రగొండపాలెం తెదేపా ఇన్చార్జి ఎరిక్షన్ బాబు, సీఎంఓ ప్రతినిధి రఘు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఫీడర్ కెనాల్ వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శాస్త్రోక్తంగా జల హారతి ఇచ్చే వేదికను మంత్రులు, అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించారు. నదీ జలాలకు పూజలు నిర్వహించే సమయంలో భద్రత మరియు ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సీఎం కాన్వాయ్, ప్రముఖుల వాహనాల రాకపోకలకు ఆటంకం కలగకుండా నిర్మిస్తున్న హెలిప్యాడ్ నిర్మాణ పనులను తనిఖీ చేశారు. సాధారణ ప్రజలకు, నాయకులకు ఇబ్బంది కలగకుండా ప్రత్యామ్నాయ రవాణా (డైవర్షన్) రోడ్ల ఏర్పాట్ల పై జిల్లా ఇంచార్జి ఎస్పీ హర్షవర్ధన్ రాజు పోలీస్ అధికారులు సిబ్బందికి కీలక సూచనలు చేశారు.





## ప్రత్యేక సమగ్ర సవరణలో వచ్చిన ప్రతి దరఖాస్తును నిశితంగా పరిశీలించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, ఆగస్టు 30)

మండలంలోని పెద్దగంజాం గ్రామ స్వర్ణ సచివాలయాన్ని ఆదివారం బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్‌కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రత్యేక సమగ్ర సవరణ జాబితా పరిశీలనలో జాప్యం ఉండరాదని కలెక్టర్ హెచ్చరించారు. మండలంలో 1,049 దరఖాస్తులు పెండింగ్లో ఉండగా కేవలం ఆ ఒక్క గ్రామంలోనే 258 దరఖాస్తులు పెండింగ్‌లో ఉండడం పై ఆయన ఆరా తీశారు. వీఆర్వో ఎం అనిల్ కుమార్ పనితీరు మెరుగుపడాలని సూచించారు. సదరు విఆర్ఓ లాగిన్ లోనే ఈ పెండింగ్ ఉండడం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటి వరకు ఎందుకు పరిష్కరించలేదని నిలదీశారు. సెప్టెంబర్ 10వ తేదీలోగా పరిశీలన ప్రక్రియ పూర్తిస్థాయిలో ముగించాలని చెప్పారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు వేగంగా పరిశీలన చేయాలని ఆదేశించారు. తహసిల్దార్, ఆర్‌డివోలు ప్రత్యేక దృష్టి సారించాలని, అవసరమైతే అదనంగా సిబ్బంది సమకూర్చాలని సూచించారు. కలెక్టర్ వెంట చీరాల ఆర్డిఓ నరసింహారావు, తహసిల్దార్ ప్రభాకర్‌రావు, ఎండిఓ ధనలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ముత్తరాయపల్లిలో ప్రజలతో మమేకమైన మైదుకూరు పోలీసులు



(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, ఆగస్టు 30)

మహిళల భద్రత, ట్రాఫిక్ నిబంధనలు, సైబర్ భద్రతపై అవగాహన జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు మైదుకూరు డిఎస్పీ జి రాజేంద్రప్రసాద్ పర్యవేక్షణలో సీఐ రమణారెడ్డి ఆధ్వర్యంలో మైదుకూరు ఎస్ఐ కత్తి వెంకటరమణ పోలీస్ స్టేషన్ పరిధిలోని ముత్తరాయపల్లి గ్రామాన్ని సందర్శించి స్థానిక ప్రజలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మహిళల భద్రత, రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలు మరియు సైబర్ భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ కత్తి వెంకటరమణ మాట్లాడుతూ మహిళలు, బాలికల భద్రతకు సంబంధించిన వివిధ అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. మహిళలు ఎటువంటి వేధింపులు లేదా ఇబ్బందులు ఎదుర్కొన్నా ధైర్యంగా పోలీసులను సంప్రదించాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అదేవిధంగా, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, అతివేగానికి పాల్పడకుండా జాగ్రత్తగా ప్రయాణించాలని ఎస్ఐ కత్తి వెంకటరమణ స్పష్టం చేశారు. సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ, గుర్తుతెలియని వ్యక్తుల ఫోన్ కాల్స్, సందేశాలు, అనుమానాస్పద లింకులు, నకిలీ వెబ్‌సైట్ల పట్ల జాగ్రత్త వహించాలని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బ్యాంకు ఖాతా వివరాలు, ఏటీఎం పిన్, ఓటీపీ, పాస్‌వర్డ్ వంటి వ్యక్తిగత సమాచారాన్ని ఇతరులతో పంచుకోవద్దని అవగాహన కల్పించారు. ప్రజలు పోలీసు శాఖతో సమన్వయంతో వ్యవహరిస్తూ, గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని ఎస్ఐ కత్తి వెంకటరమణ కోరారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు పోలీస్ స్టేషన్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.